# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 103 | శనివారం 12-04-2025 | పేజీలు : 12 | వెల-6


## ఒంటిమిట్ట సీతారామ కల్యాణోత్సవంలో
# సీఎం చంద్రబాబు దంపతులు

కడప జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో నేడు సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. భారీ వేదికపై ఈ కల్యాణ క్రతువును నిర్వహించారు. ఈ వేడుకకు సీఎం చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి విచ్చేశారు. ప్రభుత్వ తరపున చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించారు. దీనికి సంబంధించిన ఫొటోలను తెలుగుదేశం పార్టీ తన సోషల్ మీడియా అకౌంట్లో పంచుకుంది.









## హోంవర్క్ చేయలేదని
# విద్యార్థులను చెప్పుతో కొట్టిన టీచర్



శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. హోం వర్క్ చేయలేదని ముగ్గురు విద్యార్థులను ఓ ఉపాధ్యాయురాలు చెప్పుతో కొట్టారు. స్థానిక జీనియస్ పాఠశాలలో జరిగిందీ ఘటన. రెండో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు హోం వర్క్ చేయకపోవడంతో ఆగ్రహంతో ఊగిపోయిన ఉపాధ్యాయురాలు అనిత వారిని చెప్పుతో కొట్టారు. విషయం తెలిసిన బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని అనితను ప్రశ్నిస్తూ దాడి చేశారు. విద్యార్థులను చెప్పుతో కొట్టడం ఏమిటని పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. దీంతో పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు స్కూలు వద్దకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై ఎంఈవో గోపాల్ నాయక్ స్పందించారు. విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.

# మాధవ్ వీరంగం

ఏం తమాషా చేస్తున్నారా?
ఎంపీగా చేశా.. పోలీస్ అధికారిని
మీడియా ఎదుట హాజరు వ్యవహారంలో
రెచ్చిపోయిన మాజీ ఎంపీ
ఎస్పీ కార్యాలయం వద్ద చిందులు
గుంటూరు కోర్టు వద్ద ఏఎస్పీపై రంకెలు

2లో



## తమిళనాడులో బీజేపీ
# అన్నాడీఎంకే పొత్తు..



2లో

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం
అసెంబ్లీ ఎన్నికలకు కలిసి బరిలో దిగాలని బీజేపీ, అన్నాడీఎంకే నిర్ణయం
ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్న పవన్ కల్యాణ్

తమిళనాడు రాజకీయాల్లో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, అన్నాడీఎంకే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. బీజేపీ-అన్నాడీఎంకే కూటమికి

# రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తా



పేదరికం లేని
సమాజమే లక్ష్యం
ఒంటిమిట్ట ఆలయాన్ని అభి
వృద్ధి చేస్తా
ఆధ్యాత్మిక టూరిజం హబ్‌గా
అభివృద్ధి తిరుమల తరహాలో
అన్నప్రసాదాలు: చంద్రబాబు

## వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా
# పట్టా రిజిస్ట్రేషన్

వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన



మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం
ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేశ్
ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని వెల్లడి

2లో

# ఫోర్త్ సిటీకి మెట్రో అనుమతులు..

డీపీఆర్ సిద్ధం చేయండి
రెండో దశ అనుమతుల కోసం కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు
మూసీ పనుల్లో వేగం పెంచండి
మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన అదుతేంగా ఉండాలి
వందేళ్ల అవసరాలకు తగినట్లుగా డ్రై పోర్టు
ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి
అధికారులతో సమీక్షల్లో సీఎం రేవంత్ రెడ్డి

2లో



# ఫోర్త్ సిటీకి మెట్రో అనుమతులు..

ఫోర్త్ (ఫ్యూచర్) సిటీ వరకు మెట్రో రైలును విస్తరించాలని, అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మెట్రో రెండో దశ విస్తరణ పనులకు సంబంధించిన పురోగతిపై ఆరా తీశారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో రైలు విస్తరణ పనులు, మూసీ పునరుజ్జీవం పనులు, జాతీయ రహదారుల నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్‌ఆర్‌ఆర్) పురోగతిపై ముఖ్యమంత్రి ఆయా శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో సంబంధిత అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు రాష్ట్ర అధికారులు సీఎంకు వివరించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు(36.8కి.మీ), రాయదుర్గం–కోకాపేటనియోపోలీస(11.6కి.మీ), ఎంజీబీఎస–చాంద్రాయణగుట్ట(7.5కి.మీ), మియాపూర్–పటాన్‌చెరు(13.4కి.మీ), ఎల్‌బీనగర్–హయత్‌నగర్(7.1కి.మీ)వరకు మొత్తం 76.4కిలోమీటర్లకు రూ.24,269 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని సీఎం ఈ సందర?రేగా అధికారులను ఆదేశించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవల్‌పమెంట్ యూనివర్సిటీ వరకు 40 కి.మీ మేర మెట్రో ప్రాజెక్టును విస్తరించాల్సి ఉందన్నారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర?ంలో ఫ్యూచర్ సిటీ అభివ ృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల ద ృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని, అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపాలని ఆదేశించారు. హెచ్‌ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ సంస్థలను మెట్రో విస్తరణలో భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు.

**'మూసీ'కి అనుగుణంగా జూపార్కు అప్‌గ్రేడ్** మూసీ పునరుజ్జీవన పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని, ఈలోపు అందుకు అవసరమైన సర్వేలు చేపట్టాలని, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ బాపూఘాట్‌లో నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు, మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న వంతెన నమూనాలను పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే రెండున్నర కిలోమీటర్ల పొడవైన వంతెనను అదుౕతంగా నిర్మించాలని, సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం సూచించారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ ప్యారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా మీర్ ఆలం చెరువులోని మూడు ఐలాండ్స్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతోపాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీథియేటర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలని సూచించారు. చెరువులో నీటిని శుద్ధి చేయడంతోపాటు ఐలాండ్‌ను అభివ ృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని, పీపీపీ విధానంలో ఐలాండ్స్ అభివ ృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. మీర్ ఆలం వంతెన అభివ ృద్ధి పనులతోపాటు ఐలాండ్స్ జోన్ అనుకుని ఉన్న జూపార్క్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. ఐలాండ్స్ అభివ ృద్ధిని ద ృష్టిలో పెట్టుకుని జూ పార్క్‌ను కూడా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**జాతీయ రహదారులకు భూసేకరణపై ద ృష్టి** రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రై పోర్టుకు రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. రీజినల్‌రింగ్‌రోడ్ సమీపంలో సరైన ప్రాంతంలో ఈ పోర్టు ఉండాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులకు భూసేకరణపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణభాగం డీపీఆర్ నివేదికను త్వరగా తెప్పించాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీసగఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించే జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలూ తయారు చేయాలన్నారు. భూసేకరణలో సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి క ృషి చేయాలని సీఎస్ శాంతి కుమారికి సూచించారు. సమీక్షల్లో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.

హుస్సేన్‌సాగర్ తీరాన ఇందిరాగాంధీ రోటరీ పక్కన గల లేక్‌వ్యూ పార్కులో సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించింది. శుక్రవారం పూలే జయంతి సందర?రేగా సీఎం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి లేక్‌వ్యూ పార్కును సందర్శించారు. పూలే విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వేచేసి విగ్రహ ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికను అందించాలని సీఎం హెచ్‌ఎండీఏ అధికారులకు ఆదేశించారు. మరోవైపు.. అంబర్‌పేటలోని పూలే చౌరస్తాలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎం రేవంత్‌రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేషకుమార్‌గౌడ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు...

శుభాకాంక్షలు అంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. తమిళనాడులో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి ఎన్నికలకు వెళ్లాలని నిర?యించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం అని అభివరి?ంచారు. కూటమి తరపున సీఎం అభ్యర్థిగా పళనిస్వామి పేరు ప్రకటించారని, తద్వారా పాలనాపరమైన అనుభవం ఉన్నవారికి బాధ్యతలు అప్పగిస్తామని తమిళనాడు ప్రజలకు కూటమి తెలియజేసిందని పవన్ కల్యాణ్ వివరించారు. ఈ సందర?రేగా పళనిస్వామికి అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎన్డీయే పాలనా విధానాల ద్వారా రాష్ట్రాల అభివ ృద్ధి సాధ్యమవుతుందని, తమిళనాడు రాష్ట్రానికి ఎన్డీయే కూటమి ద్వారా కచ్చితంగా మేలు చేకూరుతుందని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో రామరాజ్యం తీసుకొస్తా

రాష్ట్రంలో రామరాజ్యాన్ని తీసుకొస్తానని, ఆ స్వామి స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని తెస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట సీతారాముల కల్యాణోత్సవం సందర?రేగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. టెంపుల్ టూరిజంలో భాగంగా ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని బ్రహ్మాండంగా అభివ ృద్ధి చేస్తామని, తిరుమల తరహాలో ఇక్కడా అన్నప్రసాదాలు ఏర్పాటు చేస్తామని సీఎం ప్రకటించారు. యుగపురుషుడైన శ్రీరాముడు ఆదర్శప్రాయుడని, తండ్రి ఆజ్ఞ మేరకు అరణ్యవాసం చేశారని, ఆయన నీతి నిజాయితీ మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన పాలనను తీసుకురావడమంటే పేదరికం లేని సమాజంగా తీర్చిదిద్దడం, సాటి మనిషిని గౌరవించడం, అందరూ సమానమన్న భావన ఏర్పడటమేనని తెలిపారు. పారిశ్రామికవేత్త పెన్నా ప్రతాప్ రెడ్డి కోదండరామాలయానికి రూ.6.50 కోట్ల బంగారు, వజ్ర కిరీటాలు బహుకరించడం అభినందనీయని కొనియాడారు. ఇలాంటివారు ముందుకు వచ్చి ఆలయాలను అభివ ృద్ధి చేయాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 30 లక్షల పేద కుటుంబాలు ఉండగా 10 లక్షల కుటుంబాలు ఆర్థికంగా బాగున్నవారు ఉన్నారని చెప్పారు. పేద కుటుంబాలను అభ్యున్నతిలోకి తీసుకురావడమే ృర?పధాన సంకల్పంగా పేర్కొన్నారు. తిరుమలో ఎన్టీఆర్ అన్న ప్రసాద కేంద్రాన్ని ప్రారంభించారని, నేడు ఆ ట్రస్టు రూ.2,200 కోట్ల డిపాజిట్లకు చేరుకొని, రోజూ లక్షమందికి అన్నప్రసాదం అందిస్తోందని వివరించారు. టీటీడీ బోర్డు వెంటనే సమావేశమై ఒంటిమిట్టలో అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ మిగిలిపోయిన అభివ ృద్ధి పనులన్ని వెంటనే పూర్తిచేస్తామని తెలిపారు. తిరుమల, ఒంటిమిట్ట, తాళ్లపాకను కలుపుతూ ఆధ్యాత్మిక టూరిజం హబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దేవాలయాలు వారసత్వ సంపదకు నిలయాలుగా అభివరి?ంచారు. దేవాలయాల వల్లే కుటుంబ వ్యవస్థ ఏర్పడిందని పేర్కొన్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ సీఎం ఆదేశాల మేరకు వెంటనే ఒంటిమిట్టలో అన్న ప్రసాదాలను ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఎం సతీమణి భువనేశ్వరి, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రులు సవిత, రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీలు సీఎం రమేశ్, అవినాశ్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, టీటీడీ ఈవోతో పాటు ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మాధవ్ వీరంగం

వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వరుసగా రెండోరోజూ పోలీసులపై చిందులు తొక్కారు. 'తమాషా చేస్తున్నారా' అంటూ రెచ్చిపోయారు. జగన్ సతీమణి భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో అరెస్టయి, పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు చేబ్రోలు కిరణ్‌పై దాడి చేసేందుకు మాధవ్ ప్రయత్నించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనతోపాటు దాడిలో పాల్గొన్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కిరణ్‌ను మీడియా ముందు ప్రవేశపెట్టినట్లే మాధవ్ తదితరులనూ ప్రవేశపెట్టాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల మాధవ్‌ను మినహాయించి, మిగిలిన ఐదుగురిని మాత్రమే మీడియా ఎదుట హాజరుపరిచారు. అయితే, అప్పటికే పోలీసులపై గోరంట్ల మాధవ్ వీరంగం చేశారు. "ఏం తమాషాలు చేస్తున్నారా? దోపిడీ దొంగనా నేను? దేశానికి ఎంపీగా చేశా.. పోలీస్ ఆఫీసర్‌ని.... ఏమనుకుంటున్నారు...?" అంటూ రెచ్చిపోయారు. అసలు ఏమనుకుంటున్నారంటూ పోలీస్ అధికారులపై హెచ్చరిక స్వరం వినిపించారు. అనంతరం మాధవ్ సహా నిందితులందరినీ పోలీసులు కోర్టుకు తీసుకెళ్లారు. మాధవ్ తీరును గుంటూరు ఎస్పీ సతీశ్‌కుమార్ ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకువెళ్లారు. కోర్టు నుంచి నిందితులను బలవంతంగానైనా పోలీస్ కార్యాలయానికి తీసుకురావాలంటూ వారు ఆదేశాలిచ్చాయి. దీంతో పోలీసు అధికారులు... నిందితులను తిరిగి తీసుకువచ్చేందుకు సిబ్బందిని పంపారు. కోర్టు నుంచి తిరిగి పోలీస్ కార్యాలయానికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించిన పోలీసులపై మాధవ్ విరుచుకుపడ్డారు. అడ్మిన్ ఏఎస్పీ రమణకుమార్‌తో వాగ్వాదానికి దిగారు. అక్కడ ఉన్న వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని తదితరులు జోక్యం చేసుకుని పోలీసులతో మాట్లాడుతుండగా.. మాధవ్ హడావుడిగా కోర్టు హాల్లోకి వెళ్లిపోయారు. దీంతో పోలీసులు వెనుతిరిగారు.

**దోమల ధాటికి నిద్రలేక లాకప్‌లో సతమతం** మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ఆయన అనుచరులు నల్లపాడు పోలీస్‌స్టేషన్ లాకప్‌లో గురువారం రాత్రంతా గడిపారు. లాకప్‌లో అరుగుపై మాధవ్ పడుకున్నారు. అయితే, దోమల ధాటికి ఆయనకు సరిగా నిద్ర పట్టలేదు. గతంలో సీఐగా ఎంతోమంది నిందితులను అరెస్టు చేసి లాకప్‌లో వేసిన ఆయన, చివరకు తనే లాకప్‌లో రాత్రంతా గడపాల్సి వచ్చింది.

**లోక్‌సభ స్పీకర్ అనుమతి అక్కర్లేదు** గోరంట్ల మాధవ్‌కు బెయిల్ ఇప్పించేందుకు మాజీ ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, హైకోర్టు సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డితో పాటు పలువురు న్యాయవాదులు రంగంలోకి దిగారు. గుంటూరు స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ ఎదుట వాదనలు వినిపించారు. మాధవ్ లోక్‌సభ మాజీ సభ్యుడని, అరెస్టుకు ముందుగా సెక్షన్ 195 ప్రకారం లోక్‌సభ స్పీకర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని పొన్నవోలు వాదించారు. కేసులో సెక్షన్లన్నీ ఏడేళ్లలోపు శిక్షకు సంబంధించినవే కాబట్టి 41ఎ నోటీసు జారీ చేసి పంపవచ్చని వాదించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ శౌరి, ఐదో మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఏపీపీ పవన్‌కుమార్ వాదనలు వినిపించారు. మాధవ్‌పై నమోదైన నేరానికి సంబంధించి 195 వర్తించదని, మాజీ లోక్‌సభ సభ్యుని అరెస్టుకు స్పీకర్ అనుమతి తీసుకోవాల్సిన అవసరంలేదని వాదించారు. గౌరవ లోకసభ మాజీ సభ్యుడు, మాజీ పోలీస్ అధికారి అయినప్పటికీ ఆయన చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని పోలీసుల ఐదుపులో ఉన్న నిందితుడిపై దాడి చేశారని, పోలీస్ కారు అద్దాలు ధ్వంసం చేశారని కోర్టు ద ృష్టికి తెచ్చారు. మాధవ్‌కు రిమాండ్ విధించాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ జి. స్రవంతి గోరంట్ల మాధవ్ సహా నిందితులకు రిమాండ్ విధించారు కాగా ఏపీపీలకు మద్దతుగా టీడీపీ లీగల్ సెల్ న్యాయవాదులు శ్రీరామ్ రాజీవ్ ఆనంద్, కట్టా కాళిదాసు, పారి బాబురావు, వేమూరు శ్రీనివాసరావు తదితరులు కోర్టుకు వచ్చారు.

## వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర?రేగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్‌లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం.

**రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు** వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అదుౕతంగా అభివ ృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తా.

**రెండో కేబినెట్ లో మీటింగ్ లోనే అది క్లియర్** మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తి చేస్తాం. భూగర ్ డ్రైనేజీ, భూగర ్ వాటర్ పైప్ లైన్, భూగర ్ గ్యాస్, భూగర ్ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివ ృద్ధి చేస్తాం. పార్క్‌లు, చెరువులు అభివ ృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తాం... అని లోకేశ్ వివరించారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను అకస్మిక తనఖీ


### డాక్టర్. గోపాల్ రావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 11( పల్లె వెలుగు** ములుగు జిల్లా రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జాకారం మరియు ములుగు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను అకస్మిక తనఖీ చేశారు. రోజువారి రోగుల వివరాలను అడిగి తెలుసుకుని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు , గరిణీ స్త్రీలకు, పాలిచ్చు తల్లులకు, వ ృద్ధులకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి వివరించారు. అటు తరువాత మందుల నిల్వల రిజిస్టర్లను పరిశీలించి అందుబాటులో లేని మందులను ముందస్తుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి రిక్వైర్మెంట్ పంపించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ మరియు జింక్ కార్నర్ ఏర్పాటు చేయాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీని ,మందుల నిల్వల రోజువారి రిపోర్టును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మీడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్ జితేందర్ ,నవ్య, సూపర్వైజర్ దేవమ్మ, ఆరోగ్య కార్యకర్తలు తిరుమల ,నరసమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల జూమ్ మీటింగ్ కార్యక్రమం

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 11(పల్లె వెలుగు )** ములుగు జిల్లాలో ని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో మరియు సూపర్వైజర్లతో ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జూమ్ మీటింగ్లో వైద్యాధికారులను మరియు సూపర్వైజర్స్ ను ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, వ్యాధినిరోధక టీకాల ప్రత్యేక కార్యక్రమం , ఏప్రిల్, మే, మరియు జూన్ మాసాలలో వారం రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాలు వేసుకోలేని పిల్లలకు, షెడ్యూల్ ను ప్రకారము పూర్తిగానీ పిల్లలకు మరియు షెడ్యూల్ ప్రకారము డ్యూ ఉన్న పిల్లలకు వారితోపాటు ఇతర ప్రాంతాల నుండి పనుల నిమిత్తము వలస వచ్చిన కుటుంబాలలోని గరిణీ స్త్రీలను మరియు ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా గుర్తించి వ్యాధి నిరోధక టీకాలను ఇవ్వాలని వైద్యాధికారులకు మరియు సూపర్వైజర్లను కోరారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ, కార్యక్రమమునకు ముందు ఆశా కార్యకర్తలు ఇంటింటి సర్వేన నిర్వహించి ,గరిణీ స్త్రీలను మరియు 0-5 సంవత్సరంల పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల డ్యూ ఉన్న వారి వివరాలను నమోదు చేసుకోనీ, డ్యూ లిస్టును తయారు చేసుకొని, ఉప కేంద్రాల వారిగా గ్రామాలలో వ్యాక్సిన్ వేసే పిల్లల ఆధారంగా మైక్రో ఆక్షన్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ పవన్ కుమార్ డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ పూర? సంపత్ రావు , డి. డి. యం. ప్రవీణ్ పాల్గొన్నారు.



## ములుగు జిల్లా విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

**ములుగు జిల్లా బ్యూరో,: ఏప్రిల్ 10( పల్లె వెలుగు** ములుగు జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తూ శనివారం రోజున ఉదయం 09:00 గంటల నుంచి 10:00 గంటల వరకు ఈ క్రింద పేర్కొన్న 33/11 కెవి ఉపకేంద్రములలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. కావున కన్నాయిగూడెం వాజేడు , లక్ష్మీదేవిపేట్, నర్సాపూర్, ఎన్.వెంకటాపూర్ , మల్లంపల్లి, రామచంద్రాపూర్ పసర, కటాపూర్ మేడారం, ఏటూరునాగారం, గోవిందరావుపేట, ఏ కె మల్లారం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రకటనలో తెలియజేశారు.

## వేద వ్యాస పాఠశాలలో పాజిటివ్ పేరెంటింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు




**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 11( పల్లె వెలుగు )** ఈ అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటంటే, ఎన్నో విషయాలలో పిల్లలకు తల్లిదండ్రులకు సంఘర్షణ మనందరికీ తెలిసిందే. ఉదాహరణకు మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడొద్దు అంటే వినట్లేదు. అలాగే పాఠశాల ముగించుకొని ఇంటికి వచ్చిన తర్వాత హోమ్ వర్క్ రాయడంలోనూ, చెప్పిన పాఠాలు చదువుకోవడంలోనూ అలసత్వం ప్రదర్శిస్తున్నారు.మొబైల్ ఫోన్స్ ప్రభావం వల్ల తరగతి గదిలో ఏకాగ్రత కుదరక పాఠాలు వినడంలో కూడా ఇబ్బంది పడుతున్నారు.కొంతమంది విద్యార్థులు అయితే పాఠశాలకు వెళ్ళనని మారం చేస్తున్నారు. ఇలా ఉదాహరించుకుంటూ పోతే ఏదో ఒక విషయంలో తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు.అయితే ఒక్కసారి ఆగి ఆలోచిస్తే మనం పిల్లలకు చెప్పే విధానంలో తప్పు ఉందా? లేక ఇప్పుడు పిల్లలు అలా ఉన్నారా ?

**ఏది సరైనదో నిర?యించలేని పరిస్థితి.**

గత 25 సంవత్సరాలుగా నిజామాబాద్ లో పాఠశాలలు నెలకొల్పి విద్యార్థుల యొక్క చదువు మీద వారి యొక్క మానసిక స్థితి, ఆంతరంగిక క్రమశిక్షణ, పరిసరాల ప్రభావం, మొబైల్స్ ప్రభావం ముఖ్యంగా తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య ఉన్న అనుబంధం ఎలా ప్రభావం చూపిస్తాయో అనుభవ పూర్వకంగా ఎంతో అవగాహన కలిగిన లివేదం గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్.శ్రీనివాస్ రెడ్డి ( అహ్మదాబాద్ – అల్యూని లి ) వారితో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లల పెంపకంలో మీరు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకి గైడెన్స్ మరియు పరిష్కారాలు తెలియజేయడం జరుగుతుంది. కావున తప్పక హాజరు కాగలరని తల్లిదండ్రులకు తెలిపారు .

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం చందాల సేకరణ...

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 పల్లె వెలుగు** వెంకటాపూర్ (రామప్ప) మండల కేంద్రంలోని ముదిరాజుల కుల దైవం అయిన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం వెంకటాపూర్ గ్రామ ముదిరాజ్ కుల సభ్యులు అందరూ కలిసి విరాళాలు సేకరించడం మొదలు పెట్టడం జరిగింది . ఈరోజు శుక్రవారం మంచి రోజు అయిన సందర?రేగా గుడి నిర్మాణం కోసం వెంకటాపూర్ గ్రామంలో ఉన్నటువంటి పెద్దమ్మ తల్లి గుడి దగ్గర కొబ్బరికాయలు కొట్టి మరియు ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవతను పోచమ్మ తల్లి దగ్గర కొబ్బరికాయ కొడుతూ విరాళాలు సేకరించడం మొదలు పెట్టడం జరిగింది. ముదిరాజ్ కుటుంబ సభ్యులు అయినా పోలు రాజేశ్వరి సుధాకర్ 16,116/- లు అలువాల కాంత చిన్న అయిలయ్య 15, 116 /-లు రెడ్డి పారిజాత పరశురాములు 10016/-లు వీరి నుండి మొదటిరోజు విరాళాలు సేకరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామంలో ఉన్నటువంటి ముదిరాజ్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గా విరాళాల సేకరణ మొదలు పెట్టడం జరిగింది



# నటనకు జీవం పోసిన ఉత్తమనటుడు

## ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ కి ఆత్మీయ అభినందన సన్మానం





**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 11 పల్లె వెలుగు)** రాయలసీమ రంగస్థల రత్నం–'కళాహంస అవార్డు' గ్రహీతకు– బాల అకాడమీ ఎం జె ఎఫ్. ఎల్ ఎన్.ఎం.జి.వి. రవీంద్రనాథ్ నిర్వహణలో ఘన సన్మానం జరిగింది 30–3–2025 విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉగాది పండుగ రోజున ఏపీ కళా సాహిత్య రంగాల్లో విశేష క ృషి చేసిన కళాకారులకు అత్యంత ప్రతిష్టాత్మకమైన కళా రత్న హంస అవార్డును కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీ సుంకర.రాజశేఖర్ ప్రసాద్ (ఎస్. ఆర్. ఎస్. ప్రసాద్) ను కళా రత్న హంస అవార్డుతో పాటు రూ 50,000 నగదు పురస్కారంతో పర్యాటకశాఖ సినిమాటోగ్రఫీ మరియు సాంస్క ృతిక శాఖామాత్యులు శ్రీ కందుల. దుర్గేష్ వారి సమక్షంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్కరించడం జరిగింది. ఇది మన అందరికీ గర్వకారణం. కళా రంగంలో విశేష క ృషిచేసిన రాయలసీమ కళా రత్నం ఎస్. ఆర్. ఎస్ ప్రసాద్ ని మన నంద్యాలలో 10/4/2025 సాయంత్రం ఐదు గంటలకు మధుమణి నర్సింగ్ హోమ్ ఎ/సి కానారేన్స్ హాల్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథులుగా ఎన్.ఎం.డి ఫయాజ్ , వర్ధన్ శెట్టి రాజారాం, ఎం.సి. కొండయ్య , డాక్టర్ సి మధుసూదన్ రావు , కందుకూరి. శ్రీరామ్ మూర్తి, డాక్టర్. జి.రవిక ృష?, భవనాసి నాగ మహేష్, నాగిరెడ్డి కేశవరెడ్డి, షావలి రెడ్డి,సి. రాజశేఖర్ తదితర ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందఠరేగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కండక్టర్ వ ృత్తిలో కొనసాగి ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా ఎన్నో నాటకాలలోనూ, సీరియల్స్ లోనూ నటించి ఉత్తమ నటుడిగా రాయలసీమలోనే కళారంగంలో మొదటి సారిగా 'కళారత్న హంస' అవార్డును అందుకొని ఆయన తన జీవితాన్ని కళారంగానికే అంకితం చేసారని ప్రశంశించారు. ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్ మిత్ర బ ృందం తరుపున కళారత్న హంస అవార్డు పొందిన శుభ సందఠరేలో చిరకాలం గుర్తుండిపోయేలాగా హంస పొదిగిన బంగారు ఉంగరం ముఖ్య అతిథి ఎన్.ఎం.డి.ఫయాజ్ చేతుల మీదుగా బహూకరించారు. రియల్ గా తన జీవితాన్ని నాటకాలకు అంకితం చేసిన అర్జునికి కళారత్న హంస పురస్కారం మన రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం తో ఈ తెలుగుదేశం కళలకు, కళాకారులకు తగిన గుర్తింపు ఇచ్చి కళారంగాన్ని కాపాడుతుందన్న నమ్మకం కలుగుతుందని వక్తలు కొనియాడారు.





### జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ) ఏప్రిల్ 11 :** కుప్పం టిడిపి కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి నేతలు మాట్లాడుతూ... 19వ శతాబ్దంలో ఆవిఠవేంచిన సామాజిక విప్లవ మూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభివ ృద్ధి కోసం విద్యాలయాలను స్థాపించారన్నారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం ఆత్మ జ్యోతి రావు పూలే అంతిమ శ్వాస వరకు పోరాడిన మహనీయులని కొనియాడారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.

### ఘనంగ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11.పల్లె వెలుగు ):**మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నంద్యాల జిల్లా తరుపున నంద్యాల డిపో నందు నిర్వహించడం జరి గింది. ఈ వేడుకలు డిపో మేనేజర్ వి.గంగాధర్ రావు ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నిరంజన్ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపోయూ నియన్ నాయకులు ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది



### ముఖ్యమంత్రి చంద్రబాబుతో హిందూపురం ఎంపీ సమావేశం



**హిందూపురం సత్యసాయి జిల్లా ఏప్రిల్ 11 పల్లె వెలుగు దినపత్రిక** సీఎం చంద్రబాబు ని హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం అమరావతి లోని సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో కలసి, హిందూపురం పార్లమెంట్ పరిధిలో అభివ ృద్ధి పనులు, జరగవలసిన అభివ ృద్ధి కార్యక్రమాల గురించి ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లారు. వేసి విలువ నీటి ఎద్దడి విచారణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విన్నవించారు.

## చిన్న తరహా నీటి వనరుల గణనపైశిక్షణ



**దొర్నిపాడు ఏప్రిల్ 11 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయం నందు శుక్రవారం ఏ, ఎస్ ,ఓ రామిరెడ్డి ఆధ్వర్యంలో చిన్న తరహా నీటి వనరుల గణన ఉపరితల నీటిపారుదల వనరుల గణనపై శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ డైరెక్టర్ ఉపగణనఅధికారి ఎస్, ఎన్ ప్రసాద్ రెడ్డి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈసందఠరేగా ఎస్ ,ఎన్ ,ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారి ఆదేశాల మేరకు బోర్లు, బావులు కుంటలు ,చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్ల వివరాలను ఏ విధంగా సేకరించాలో వివరించామన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు



**జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్త్రీ జనోద్ధారకుడు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతాపార్టీ యస్సి మోర్చా స్టేట్ మీడియా మాజి కన్వీనర్ మేకల ఆంజనేయులు మరియు యం.ఆర్.పీ.యస్.రాష్ట్ర నాయకులు జంగాల మునిస్వామి ఆధ్వర్యంలో స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని యస్సి కాలనిలో పూలేగారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బీజేపీ నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు క ృషి చేశారని ముఖ్యంగా 1873 సెప్టెంబరు 24న పూలే సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసి మహిళా విద్యకు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలసి ఎంతొపాటు పడ్డారని తెలిపారు. మహిళలు మరియు బాలికల కోస 1848లో పూణేలో మొట్ట మొదటిసారి ఒక పాఠశాల ప్రారంభించిన వారు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలిపారు.జంగాల మునిస్వామి మాట్లాడుతూ వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం వీరు చేసిన క ృషి వెలకట్టలేనిదని ప్రతి ఒక్కరు వీరి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యం.ఆర్. పీ.యస్ జిల్లా నాయకులు కోట సుబ్బయ్య, ఏ.పీ.యమ్.ఆర్పీ.యస్ జమ్మలమడుగు నియోజకవర్గ ఇంచార్జ్ పొన్నంపల్లె తప్పేట ఓబులేసు, సీనియర్ నాయకులు కారపాకుల రాజ శేఖర్,మేకల ఓబన్న,మహిళా నాయకురాళ్లు మేకల ఓబులమ్మ,చెవిటీ బాలమేరీ, తదితరులు పాల్గొన్నారు....

## విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుక...



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** ప్రొద్దుటూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 198వ జయంతి సందఠరేగా పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు... ఈ సందఠరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్, ఏపీ ఎమ్మార్పీఎస్ కడప ఇంచార్జ్ గద్దం నరసింహ ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు క ృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ చేసాడు ఈ సంఘంలో అన్ని మతాలు కులాలు (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అని వారన్నారు అతను, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని వారు అభిప్రాయపడ్డారు,అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని పూలే బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి మహిళల ఎదుగుదలకు క ృషి చేశారని వారు తెలియజేశారు, అతను వితంతువుల కోసం ఒక గ ృహాన్ని కూడా స్థాపించాడని భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే అని వారు అభిప్రాయపడ్డారు, వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం వీరు చేసిన క ృషి వెలకట్టలేనిదని యువతి యువకులు వీరి ఆశయ అడుగుజాడల్లో నడవాలని ఈ సందఠరేగా తెలియజేస్తున్నాం,ఈ కార్యక్రమంలో బయన్న, దాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు....


## ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### ఈసీ నీలం సాహ్ని



**అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** ఏపీలో త్వరలో ఎన్నికల మోత మోగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని అధికారులకు సూచనలు చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని నీలం సాహ్ని ఆదేశించారు. రానున్న సంవత్సరంలో ఏపీలో జరిగే ఎన్నిలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రణాళికా బద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, పోలీస్ బలగాలు, ఎలక్ట్రోరల్ రోల్ అంశాలపై ద ృష్టి పెట్టాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పెద్దాయన



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** అల్లాడుపల్లి దేవాలయాలు ఆర్య వైశ్య కళ్యాణమండపం నందు కీ,,శే,,శ్రీ కందుకూరి వెంకట రామిరెడ్డి గారి కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చిత్రంలో గుడిపాడు గురివి రెడ్డి

## ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి: సీపీఐ



**కొత్తపల్లి– పల్లె వెలుగు:** మండలంలోని ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు గత ఏడు వారాల నుండి వేతనాలు విడుదల చేయకపోవడంతో అనేక ఇబ్బందులకు గురయ్యారని పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపల్లి గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ వారాల తరబడి పనులు చేసిన వేతనాలు మంజూరు చేయకపోవడం సమంజసం కాదన్నారు. అటు వేరే పనులకు వెళ్లలేక, చేసిన పనులకు వేతనాలు రాక వేతన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎద్దేవా చేశారు. పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పనిచేసే చోట మౌలిక సదుపాయాలైన త్రాగునీరు,మజ్జిగ, హెల్త్ కిట్టు, నీడ టెంట్ తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించకపోతే మాలను తీవ్రతరం పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగ శేషులు, వెంకటేశ్వర్లు, భీమలింగం భాస్కర్,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కుల,మత ఉన్మాదాలకు వ్యతిరేకంగా పోరాడటమే పూలేకు మనం ఇచ్చే ఘన నివాళి

### ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం



**కొత్తపల్లి– పల్లె వెలుగు:** కులోన్మాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఎదురెల్లి పోరాడడమే మహాత్మ జ్యోతిరావు పూలే కి మనం అర్పించే ఘన నివాళి అని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు అన్నారు శుక్రవారం సింగరాజు పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందఠరే ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఈ దేశంలో అంటరానితనం నిర్మూలించడానికి తన జీవితాంతం క ృషి చేశారు నిమ్న కులాల హక్కుల కోసం మహిళల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన యోధుడని అన్నారు బ్రాహ్మణాధిపత్యానికి వ్యతిరేకంగా, మహిళలకు విద్య నిషేధం ఉన్న రోజుల్లోనే బాలికలకు పాఠశాలలను ఏర్పాటు చేశారని వితంతువులకు పునర్వివాహాలు జరిపించిన సంఘసంస్కర్త అని ఆరోజుల్లోనే కులరహిత సమాజం కోసం కోరుకున్న మహనీయుడని అన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అజెండాను అమలు జరుగుతూ సనాతన ధర్మం పేరుతో ప్రజల పైన మనుధర్మాన్ని రుద్దే ప్రయత్నం చేస్తుందని ప్రజలను కులాలుగా మతాలుగా విడగొట్టి ప్రజల మధ్యన వైశాల్యాలను స ృష్టించి కుల,మత ఉన్మాదాలను రెచ్చగొడుతూ తన అధికారాన్ని సుస్థిరం చేసుకుంటుందని ఆరోపించారు ఈ కులోన్మా దానికి. మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడాలని కుల రహిత సమాజం నిర్మించిన నాడు మనం పూలే గారి ఆశయాలను నెరవేర్చిన వారమైతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ దాసు.పి ఏసన్న ఎన్ దావీదు ఎం దావీదు పకీరయ్య జ్ఞాన సూర్యుడు రమేష్ సాలన్న శ్రీనివాసులు చంద్రకళ శారద మరియమ్మ జ్యోతిమ్మ తదితరులు పాల్గొన్నారు

## అఖిలభారత రజక సంఘ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు

**సిరివెళ్ల(పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాడు రజక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో గ్రామ కమిటీకి సంబంధించి అధ్యక్షుడినీ, ఉపాధ్యక్షుడు నీ ఎన్నుకోవడం జరిగిందని వారురజకుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు అమడాల రమణ, నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటాద్రి, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు కోటపాడు లింగమ్మ, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు ఆది నరసింహుడు తదితర రజకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎలక్షన్లలో రజకులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని రజకులకు వెంటనే ధోబి గాట్లు ఏర్పాటు చేయాలని , ఎస్సీ జాబితాలో చేర్చాలనిఈ సందఠరేగా వారు తెలిపారు.



# మహాత్మా జ్యోతిబా పూలే గారికి ఘన నివాళులు





## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11. పల్లె వెలుగు ):దళితులు మహిళలు ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన అడుగుజాడలే సూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు.శుక్రవారం నంద్యాల పట్టణం పద్మావతి నగర్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే కుల, మత వర్గ విభేదాలు లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయ వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. 1848లో ఆడపిల్లల విద్యాభ్యాసం కోసం ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి పాఠశాలను ప్రారంభించారు. ఆడపిల్లలకు మంచి చదువు అందిస్తే తన కోసమే కాదు తన కుటుంబ సభ్యులందరినీ విద్యావంతులను చేసే బాధ్యత తీసుకుంటుందనే ఉద్దేశంతోనే ఆనాడే ఆడపిల్లల కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారంభించారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆయన సతీమణితో కలిసి మహిళా విద్యా వ్యవస్థకు పునాదివేసారన్నారు. ఆడపిల్లల చదువుకు శ్రీకారం చుట్టి అనేక గ్రంధాలు రచించారని ఆ పుస్తకాలన్నీ విద్యార్థులు అభ్యసిస్తే మరిన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రమణయ్య గౌడ్, శ్రీనివాసులు, పులి కొండన్న, గుర్రప్ప, ప ృథ్వీరాజ్ యాదవ్, గురం లక్ష్మి, విజయ గౌరీ, జిల్లెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11.పల్లె వెలుగు):బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల స్థానిక పద్మావతి నగర్ ఆర్చి దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బొమ్మల సత్రం సమీకృత హాస్టల్ నందు ఏర్పాటుచేసిన సభకు హాజరైన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి .అనంతరం జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పులా మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి



## -ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అద్యక్షతన జిల్లా పోలీసు కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జ్యోతిరావు గోవిందరావు పూలే భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త మరియు రచయిత అని అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన కొరకు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు.జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో 11 ఏప్రిల్, 1827 జన్మించారు. అతని తండ్రి గోవిందరావు పూనాలో కూరగాయలు వ్యాపారి. జ్యోతిరావు తండ్రి, మేనమామలు పూల వ్యాపారులుగా పని చేయడంతో ఆ కుటుంబానికి %--%పూలే' అనే పేరు వచ్చింది. జ్యోతిరావుకు తొమ్మిది నెలల వయస్సు ఉన్నప్పుడే తల్లి మరణించింది.జ్యోతిరావు ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో చిన్నతనంలోనే చదువు ఆపేయాల్సి వచ్చింది. కుటుంబ పొలంలో పని చేస్తూ తండ్రికి సహాయం చేయడం ప్రారంభించాడు. 1841లో, జ్యోతిరావు పూనాలోని స్కాటిష్ మిషన్స్ హైస్కూల్లో అడ్మిషన్ పొందాడు మరియు 1847లో తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. కేవలం పదమూడేళ్ల వయసులో, జ్యోతిరావుకు సావిత్రీబాయితో వివాహం జరిగింది. జ్యోతిరావు 'జ్యోతిబా' గోవిందరావు పూలే పందొమ్మిదవ శతాబ్దపు భారతదేశానికి చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త.భారతదేశంలో ఉన్న కుల-నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించాడు. రైతులు మరియు ఇతర తక్కువ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడాడు.మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడు మరియు తన జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడారు. అభాగ్యులైన పిల్లల కోసం అనాథాశ్రమాన్ని ప్రారంభించారు.

**మహిళా విద్య దిశగా ప్రయత్నాలు** మహిళలు మరియు బాలికలకు విద్యాహక్కు కల్పించాలనే జ్యోతిబా తపనకు ఆయన భార్య సావిత్రిబాయి పూలే మద్దతు ఇచ్చారు. ఆ సమయంలో అక్షరాస్యులైన కొద్దిమంది మహిళల్లో ఒకరైన సావిత్రీబాయికి ఆమె భర్త జ్యోతిరావు ద్వారా చదవడం, రాయడం నేర్పించారు.1851లో జ్యోతిబా బాలికల పాఠశాలను స్థాపించి పాఠశాలలో బాలికలకు చదువు చెప్పమని తన భార్యను కోరాడు.వితంతువుల దయనీయ పరిస్థితులను గ్రహించి, యువ వితంతువుల కోసం ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పనిచేశారు. పిల్లలు కొన్నిసార్లు చాలా



పెద్ద వయసులో ఉన్న పురుషులతో వివాహం చేసుకున్నారు. ఈ మహిళలు యుక్తవయస్సు రాకముందే తరచుగా వితంతువులుగా మారారు మరియు కుటుంబ మద్దతు లేకుండా పోయారు. జ్యోతిబా వారి దుస్థితిని చూసి బాధపడ్డాడు మరియు సమాజం యొక్క క్రూరమైన చేతుల్లో నశించకుండా 1854లో అనాథాశ్రమాన్ని స్థాపించారు.అతను సామాజిక కార్యకర్త మరియు సంస్కర్తగానే కాకుండా వ్యాపారవేత్త కూడా. అతను మునిసిపల్ కార్పొరేషన్‌కు సాగుదారు మరియు కాంట్రాక్టర్ కూడా పనిచేశారు.అతను 1876 మరియు 1883 మధ్య పూనా మునిసిపాలిటీకి కమీషనర్‌గా పనిచేశాడు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు , అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కృషా?రెడ్డి , కవిత , సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# మహనీయుడు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే గారికి ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘం తరపున మహనీయునికి ఘన నివాళి.



కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11 కడప నగరంలోని బాలాజీ నగర్ లో స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాజిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, సామాజిక అసమానతలను తొల గించిన, గొప్ప భారతీయ ఆలోచన పరుడు, రచయిత, తత్వవేత్త,సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త, మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ, వారికి నా ఘన నివాళులు అర్పిస్తున్నాము.ఆయన అందర్నీ స ృ ష్టించాడు.స్త్రీ అయినపురుషుడైనా అందరూ హక్కుల్ని అందరూ సమానంగా అనుభవించాలి అని పోరాడిన గొప్ప మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని ఈ సందర్భంగా వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంపత్, వంశీ, రోహిత్ ,రమణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం పై అవగాహన సదస్సు

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 . పల్లె వెలుగు):శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లోని ఎంబీఏ విభాగం డిజిటల్ లిటరసీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సెషన్‌కు స్పీకర్ ఎ కె హరి నారాయణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ – యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంగళూరు, వ్యవహరించారు. అతను ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల డిజిటల్ మోసాల గురించి, వీటిని ఎదుర్కొన్నప్పుడు మనం ఎవరికి ఫిర్యాదు చేయాలి మరియు ఎలా ఫిర్యాదు చేయాలి విషయాల గురించి వివరించారు. మరియు బ్యాంకింగ్‌లో కెరీర్‌ను ఎంచుకున్నప్పుడు విద్యార్థులు ఏమి ద ృష్టి పెట్టాలి అనే విషయాల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఇంటరాక్టివ్‌గా పాల్గొని తమ సందేహాలను నివ ృత్తి చేసుకున్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ డిజిటల్ అక్షరాస్యత గురించి అవగాహన పొందడం ద్వారా, విద్యార్థులు తమను తాము రక్షించుకోవడమే కాకుండా వారి చుట్టూ ఉన్న మోసాల నుండి కూడా రక్షణ పొందవచ్చు. అంతే కాక, సెషన్ ద్వార విద్యార్థులు బ్యాంకింగ్ రంగం గురించి మరియు బ్యాంకింగ్‌లో కెరీర్‌ను ఎలా ప్రారంభించాలో అవగాహన పొందారు అని పేర్కొన్నారు.విభాగాధిపతి డాక్టర్ ఎ కె నీరజా రాణి మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు ఈ మోసపూరిత కార్యకలాపాలను నివారించడానికి బ్యాంకులు ఎలా పనిచేస్తున్నాయో సమాచారం తెలుసుకున్నారు అని, అంతే కాక, బ్యాంకింగ్ రంగాలలో ఉద్యోగాలు పొందడానికి ఎలా సిద్ధం కావాలి మరియు బ్యాంకింగ్ రంగాలలో ఉద్యోగాలు పొందడానికి అందుబాటులో ఉన్న అదనపు కోర్సులు ఏమిటి అనే విషయాలు విద్యార్థులకు చాలా ప్రయోజనకరంగా వివరించారు అని పేర్కొన్నారు.

# ఒంటిమిట్ట రాములవారికి కిరీటాలు విరాళం

### పెన్నా సిమెంట్ అధినేత శ్రీ పి. ప్రతాప్ రెడ్డి తన కుటుంబంతో కలిసి శుక్రవారం మూడు బంగారు కిరీటాలను విరాళంగా ఇచ్చారు.



ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11 7 కిలోల బరువున్న, దాదాపు రూ. 6.60 కోట్ల విలువైన విలువైన రాళ్ళు పొదిగిన బంగారు కిరీటాలను సమర్పించి, పూజలు నిర్వహించిన తర్వాత గర్భగుడిలోని శ్రీ సీతారామ లక్ష్మణుడి ప్రధాన దేవతలకు అలంకరించారు. టిటిడి చైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడు మరియు ఈఓ శ్రీ జె. శ్యామలరావు పెన్నా సిమెంట్ కుటుంబ సభ్యులను సత్కరించారు టిటిడి అధికారులు మరియు ఇతర భక్తులు కూడా హాజరయ్యారు.

## లిక్కర్స్ కామ్ నుంచి ఎవరూ తప్పించుకోలేరు : కొల్లు రవీంద్ర




అనంతపురం ఏప్రిల్ 11 పల్లె వెలుగు పత్రిక లిక్కర్ స్కాం నుంచి తప్పించుకోవడం ఎవరి వల్ల కాదని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అనంతపురంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటికే లిక్కర్ స్కాం కు సంబంధించి సిట్ పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తుందని తెలియజేశారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### పూలే విగ్రహానికి,చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించిన నేట్లపల్లి శివరామ్ వైస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు



కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11 మహాత్మా జోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం పార్టీ అగ్రనేతలు వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి,కడప నగర మేయర్ సురేష్ బాబు,మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా,ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి,వైస్సార్సీపీ రాష్ట్ర నేత రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, తదితర నేతలతో కలిసి కడప పట్టణం పాత బస్టాండ్ వద్ద పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఉదయం శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ అగ్రనేతలు,శ్రేణులు మరియు బీసీ నాయకులు,ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని పూలేకు నివాళులు అర్పించారు

## ఫీజు చెల్లింపు కాల పరిమితి పెంచాలి చంద్రశేఖర్ యాదవ్



అనంతపురం ఏప్రిల్ 11 ఇది పల్లె వెలుగు దినపత్రిక విద్యా వార్త అనంతపురం జిల్లా వ్యాప్తంగా జె ఏ టీ యూ పరిధిలోని ఉన్న నీ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిల కోసం వేధింపులకు పాల్పడుతున్నారని వైయస్సార్ విద్యార్థి విభాగము అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆరోపించారు . వీరికి చెల్లింపు కాలపరిమితిని పెంచాలని కోరుతూ శుక్రవారం రిజిస్టార్ కృష?య్యకు వినతి పత్రాన్ని అందజేశారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

### -సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతలి

### -నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



నంద్యాల క్రైమ్. ఏప్రిల్ 11 .పల్లె వెలుగు ):పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 05 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్స్ఫార్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెలేరే డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది ఇబ్బందులు పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు






# మా ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించవద్దు అంటూ ప్రజలంతా తిరగబడాలని సిపిఎం పిలుపు

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 . పల్లె వెలుగు ):**గత ప్రభుత్వ హాయంలో స్మార్ట్ మీటర్ల బిగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి పగలగొట్టండి, విరగగొట్టండి, తిరగబడండి అని పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోర్టులో పిటిషన్ వేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నేడు అధికారంలో కి వచ్చిన స్మార్ట్ మీటర్ల బిగింపు ను వ్యతిరేకించడం లేదని మోడీ చెప్పింది వేదంగా భావించి ఆదాని సంస్థ సేకి తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయడం లేదని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ "మా ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించవద్దు- కరెంటు చార్జీలు తగ్గించండి" అంటూ వేసిన స్టిక్కర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నర్సింహులు, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం సీనియర్ నాయకులు తోట మద్దులు పాల్గొనడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట్లాడిన మాటలను ప్రజలంతా నమ్మి గెలిపిస్తే ఎన్నికల తర్వాత ప్రజలకు నెత్తిన శఠ గోపం పెట్టేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని,గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయకపోగా, అదానితో అవినీతికి 1750 కోట్లు పాల్పడిన వారి పైన ఎలాంటి చర్యలు లేవని అన్నారు. ఎన్నికలలో ఎక్కడ బహిరంగ సభలు, కానీ ప్రచార యాత్రల్లో మాట్లాడిన మాటలు ప్రజలకు తెలుసునని నేడు వాటిని విస్మరించి ప్రజల పైన భారం వేయడమే పనిగా పెట్టుకుని, నేడు గత ప్రభుత్వం చేసిన ఒప్పందాలు చాలా బాగున్నాయని చెప్పడం ప్రజలను మోసగించడమేనని, స్మార్ట్ మీటర్లను ఇప్పటికే నంద్యాల పట్టణంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమలకు,చిన్నచిన్న వాణిజ్య సంస్థలకు బిగించినారని, అయితే స్మార్ట్ మీటర్ల బిగించిన వారికి గతంలో 500 రూపాయలు వస్తే నేడు 1500 నుంచి 2000 రూపాయలు బిల్లు వస్తుందని, గతంలో షాప్స్, పరిశ్రమలకు 5000 రూపాయలు వస్తే 15వేల రూపాయల లోపు బిల్లు వస్తుందని పరిశ్రమల యాజమానులు, చిన్న దుకాణ యాజమానులు వాపోతున్నారని, మళ్లీ నేడు ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్ బిగించే కార్యక్రమం చేస్తున్నారని,స్మార్ట్ మీటర్లు బిగించుకుంటే వాడిన కరెంటు కన్నా మూడింతల పైన బిల్లు వస్తుందని, కాబట్టి ప్రజలంతా తిరగబడి స్మార్ట్ మీటర్లను బిగించకుండా తిరగబడాలని లేకుంటే రాబోయే కాలంలో స్మార్ట్ మీటర్ల తయారి కి అయిన ఖర్చు మొత్తం ప్రజల నుండే అదాని సంస్థ వసూలు చేయడం జరుగుతుందని, ప్రజలు



తిరగబడిన చోట స్మార్ట్ మీటర్లను బిగించకుండా వెళ్లడం జరుగుతుందని,ప్రజలు తెలుసుకోవాలని ఇప్పటికే గ్రామాలలో రీఛార్జ్ ఎలా చేసుకోవాలో తెలుసుకోలేదని,ఈ స్మార్ట్ మీటర్ల రీఛార్జ్ అర్ధరాత్రి లేదా ఇంట్లో, ఆన్లైన్ లో డబ్బులు లేని సమయంలో అయిపోతే మళ్లీ పాతకాలం మాదిరిగా కొవ్వొత్తులు, ల్యాంపులతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని, ఈ ప్రభుత్వం ప్రజలను మరింత కాలం వెనక్కి తీసుకెళ్లేలా విధానం ఉందని, ప్రజలు గమనించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కరెంటు చార్జీలను తగ్గించేలా సిపిఎం చేసే పోరాటం లోకి రావాలని, స్మార్ట్ మీటర్లను బిగిస్తే వ్యతిరేకించాలని, తిరగబడాలని సిపిఎం పార్టీగా ప్రజలకు అండగా ఉండి పోరాటం చేస్తుందని అన్నారు.

# ఎఐకెఎస్ 90 వ వ్యవస్థాపక దినోత్సవం ఎపి. రైతు సంఘం



**బేతంచెర్ల ఏప్రిల్ 11 (పల్లె వెలుగు ).** బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ జమిందారి విధానానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటంలో భాగంగా ఎఐకెఎస్ 1936 లో ఆవిర్భవించింది. నాడు బ్రిటిష్ వలస దోపిడీకి, ఫ్యూడల్ జమిందారి దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగ ప్రయోజనాల కొరకు ఎఐకెఎస్ పోరాడింది. నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నది. భారత ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయి భారత రైతుల ప్రయోజనాలను, అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు బలి పెడుతున్నది. సి2ం50% ప్రకారం రైతులు పండించే పంటలకు మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించేందుకు నిరాకరిస్తున్నది. వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులలో కోతలు విధిస్తున్నది. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నది. రైతాంగ ప్రయోజనాలను నిరాకరిస్తున్నది.రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కూడా, కేంద్ర ప్రభుత్వ అడుగు జాడలలో నడుస్తున్నది.ఈ నేపథ్యంలో ఏప్రిల్ 11వ తేది ఎఐకెఎస్ 90 వ వార్షికోత్సవాల సందర్భంగా బేతంచెర్ల మరియు ఆర్ఎస్. రంగాపురం గ్రామం లో రైతుసంఘం (ఎఐకెఎస్ ) జెండాలు ఎగురవేసి, రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకువెళతామని ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు,రైతు సంఘం మండల నాయకులు ఎన్. కిష్టన్న, కృషా?రెడ్డి,గురు స్వామి ఎం.రామ లక్ష్మి,సి.శ్రీనివాసులు,ఎ. మధు, సి. లక్ష్మీదేవి, జుంపాల పెద్ద మద్దయ్య, కోట గడ్డ తిమ్మారెడ్డి,వై. సుబ్బారెడ్డి జెండా విష్కరణ కార్యక్రమంలో పాల్గొని రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ 2024 ఎన్నికలో తెలుగు దేశం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు.మా ప్రభుత్వం -రైతు ప్రభుత్వం ఈ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుకు పెట్టుబడి సాయం సంవత్సరం నకు ఒకసారి 20 వేలు రూపాయలును రైతు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని చెప్పి ఇంతవరకు కూడా జమ చేయలేదన్నారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మోసగిస్తున్నాదని అన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపాదలను అంబానీ, ఆదానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్ట బెడుతుందని అన్నారు. అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డ గోలుగా మారుస్తుందన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు వేధింపులు సాగిస్తుందన్నారు.ప్రజాతంత్ర హక్కులను రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘి స్తుందన్నారు. మోడీ పాలనలో ఆదాని, అంబానీల ప్రపంచ కుబేరుల



జాబితాలో చేరగా, పేద రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పుల పాలై,బలవన్మరణానికి పాల్పడుతున్నారని అన్నారు.ఈ విధానాలకు వ్యతిరేఖంగా రైతులు, కష్ట జీవులు పేదలందరూ కలిసిఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీసి మన హక్కులను కాపాడుకోవాలన్నారు. ముఖ్యంగా స్వామి నాధన్ కమిటి సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సి2 ం50% ప్రకారం మద్దతు ధరలకై పార్లమెంట్లో చట్టం చేయాలి. రైతుల రుణాలు మాఫీ, రుణ ఉపామన చట్టం చెయాలి. సాగులో ఉన్న కౌలు రైతులకే నష్ట పరిహారాలు, భీమా సౌఖర్యం ఇవ్వాలి. చిన్న సన్న కారు రైతులకు నెలకు 10 వేలు రూపాయలు ఫెంచన్ ఇవ్వాలి. ఎత్తిపోతల ద్వారా, సాగునీరు అందివ్వాలి ప్రభుత్వ భూములను అనుభవంలో ఉన్న పేదలకే పట్టాలు ఇవ్వాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించి, స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని పాలక ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమం లో రైతులు మాబుసా, నబిరసుల్, వెంకట సుబ్బయ్య రాముడు రైతులు పాల్గొన్నారు

# ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న వక్ఫ్ బోర్డు భూములలో పేద ముస్లింలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 .పల్లె వెలుగు ):**నంద్యాల పట్టణంలో బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న సర్వేనెంబర్ 2183 సర్వేనెంబర్2 179 లోని వక్ోబోర్డ్ భూములను ప్రభుత్వ వక్ోబోర్డు అధికారులు స్వాధీనం చేసుకున్నర ని వాటిని వెంటనే అరులైన నిరుపేద ముస్లింలకు ఇండ్ల స్థలాలుగా ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఎస్ బాబా ఫక్రుద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్. ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్. జిలాని భాష.సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి.శ్రీనివాసులు. జి.హరినాథ్. ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందరరేగా పై నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల సమితి ఆధ్వర్యంలో 2017లో పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 2179.2183. 4 ఎకరాలలో అర్హులైన నిరుపేద ముస్లింలకు ఇళ్ల స్థలాల కై భూ పోరాటం ద్వారా గుడిసెలు వేసుకోవడం జరిగిందని ముత్తవలి రజాక్ మియా సిపిఐ నాయకుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని 5 సంవత్సరములుగా కోర్టులు చుట్టూ తిరగడం తో అప్పటి నంద్యాల శాసనసభ్యులు శిల్ప మోహన్ రెడ్డి ఆ ప్రాంతంలోనే నిరుపేద ముస్లిం లకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

2017 నుండి సిపిఐ పార్టీగా పోరాటాలు చేస్తూనే ఉన్నామని నేటికీ వక్ోబోర్డు ప్రభుత్వ అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారని స్థానిక న్యాయశాఖ. మైనార్టీ శాఖ మాత్యులు. ఎన్ఎండి ఫరూక్ నిరుపేదల పట్ల




దయా హృదయం కలవారని అర్హులైన నిరుపేదల ముస్లింలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ ఇన్సాఫ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం ప్రజలతో తిరిగి భూ పోరాటా లు నిర్వహించి వక్ో బోర్డు భూములలో గుడిసెలు వేస్తామని పై నాయకులు తెలిపారు.

# రేపు ఇంటర్ ఫలితాలు...
# విద్యార్థులలో ఉత్కంఠన!



**అనంతపురం ఏప్రిల్ 11 పల్లె వెలుగు దినపత్రిక (విద్యా వార్తా )** పరీక్షలు అంటే ఒక టెన్షన్... పరీక్షలు అయిపోయిన తర్వాత అమ్మయ్య అని అనుకుంటే, ఫలితాల గొడవ ఒకటి క్షణక్షణం ఓ గండమే. ఇదంతా ఎవరికంటే సరిగ్గా ఎగ్జామ్స్ రాయని వారికి బాగా రాసిన వారి సంగతి, పెద్దగా పట్టించుకోరు ఇకపోతే ఇంటర్ ఫలితల విడుదలకు సర్వం సిద్ధమై. రేపు ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కానున్నాయి. అనంతపూర్ జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 25,730, రెండవ సంవత్సరం విద్యార్థులు 22,960 మంది విద్యార్థులు ఉన్నారు.

# ఘనంగ జ్యోతిరావు పూలే జయంతి



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 . పల్లె వెలుగు ):**రాజీవ్ గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంద్యాల జ్యోతిరావు పూలే జయంతోత్సవాలలో పాల్గొన్న పిసిసి డెలిగేటీ దాసరి చింతలయ్య ఆధునిక భారత సామాజిక విప్లవయ్యోధుడు. మహాత్మ జ్యోతీరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన ఆధునిక భారత సామాజిక విప్లవయ్యెధుడు. మొదటి సంస్కర్త కూడా ఆయనే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుప పీసీసీ డెలిగేట్ మెంబర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి చింత లయ జిల్లా ఉపాధ్యక్షుడు హామదు, అబ్రహం శ్రీనివాసులు శంకర్ సలాం పుల్లయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా చైతన్య సదస్సు జయప్రదం చేయండి



**ప్యాపిలి, ఏప్రిల్ 11.(పల్లె వెలుగు) :** విద్యారంగ,ఆర్థిక సమస్యల సాధనకై ఏప్రిల్ 13వ తేదీన కర్నూల్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యా సదస్సు విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు శ్రీమతి శాంతి ప్రియ,జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్,మండల శాఖ అధ్యక్షులు రమేష్ నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు చేసి 30 శాతం ఫిట్మెంట్ అమలు చేయాలని,పి ఆర్ సి అమలు ఆలస్యం అయ్యే పక్షంలో మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని,పెండింగ్ లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఇటీవల తీసుకుని వస్తున్న సంస్కరణల వల్ల ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతోందని విమర్శించారు.ఈ అసంబద్ధ విధానాల వల్ల ఉపాధ్యాయుల సంఖ్య కుదించడమే కాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు.విద్యా రంగ ఆర్థిక అంశాలపై కార్యాచరణ ప్రకటించడం జరిగిందని ఇప్పటికే విజయవాడ,రాజమండ్రి,విశాఖపట్నం,తిరుపతి తదితర ప్రాంతాల్లో విద్యా సదస్సు నిర్వహించడం జరిగిందని 13 వ తేదీ ఆదివారం రోజున కర్నూల్ పట్టణంలో జరగనుందని కావున ఈ సెమినార్ కి యుటిఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు,విద్యా రంగ శ్రేయోభిలాషులు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఇంకా వారు మాట్లాడుతూ యుటిఎఫ్ కర్నూల్ జిల్లా భవన ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా అదే రోజు ఉంటుందని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం కేంద్రంగా భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కోసం,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటాలు చేస్తామని తెలిపారు.అనంతరం విద్యా సదస్సు కార్యక్రమ ఆహ్వాన పత్రికలు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి పద్మా బాయి, శ్రీమతి సరళా దేవి,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అయ్య స్వామి తదితరులచే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నెల్లూరప్ప,ఆంజనేయ ప్రసాద్,శాంతి కుమార్,మహబూబ్ బాషా,రమేష్,రాజేంద్ర,ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




# పెసరవాయి గ్రామంలో గ్రామ




## సమస్యలపై చర్చ పరిష్కారాలకు హామీ.

**పల్లె వెలుగు గడివేముల..** నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామ సచివాలయంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగేష్, సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభకు ప్రజలు గ్రామంలో ఉన్న తమ సమస్యలను అధికారులు ఎదుట తెలియజేశారు, అంగన్వాడి టీచర్లు మహిళా పోలీస్ వారు మాట్లాడుతూ మహిళాలు గరరే దాల్చిన తర్వాత ఆశా వర్కర్ల సంప్రదించి వారి దగ్గర పేరు నమోదు చేసుకొని ఐడి తీసుకున్న తర్వాత అంగన్వాడి సెంటర్లో సంప్రదిస్తే వారికి రావాల్సిన పోషక ఆహార పదార్థాలను అందించడానికి వీలుంటుందని తెలియజేశారు, అదేవిధంగా శ్రావణి మేడం మాట్లాడుతూ తల్లికి వందనం గురించి జూన్ నాటికీ ప్రతి ఒక్కరు బ్యాంకు అకౌంట్ కు ఆధార్ కు కచ్చితంగా లింకు చేసుకోవాలని, అదేవిధంగా ఆధార్ కార్డుకు మరియు వారి యొక్క వ్యక్తిగత ఫోన్ నెంబరు కచ్చితంగా లింకు చేసుకోవాలని వీటి వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరడానికి ఆస్కారం ఉంటుంది, గ్రామ సచివాలయంలో ప్రజలకు సేవలు అందిస్తున్న జననము పెళ్లిళ్లు మరియు మరణ ధ్రువపత్రాల గురించి మద్దిలేటి మాట్లాడుతూ గ్రామంలో శిశువు జన్మించిన 21 రోజుల లోపల సచివాలయంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారిని సంప్రదించి పేరు నమోదు చేసి సర్టిఫికెట్ పొందడానికి వీలు ఉంటుంది, అదేవిధంగా మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలనుకునేవారు గ్రామ సచివాలయానికి ఒక నెలలో సంప్రదించి వాళ్ళ మ్యారేజ్ కార్డు తగిన వధువు వరుల ఆధార్ కార్డులు సమర్పిస్తే నెలలోపల తీసుకోవడానికి సులువుగా తీసుకోవచ్చును, మరియు ఎవరైనా మరణించిన వారికి సంబంధించిన ఆస్తులు బ్యాంకు లావాదేవీల కొరకు గురించి మరణించిన 21రోజులలోపల గ్రామ సచివాలయం సంపాదిస్తే మరణం ధ్రువీకరణ పత్రము సులువుగా తీసుకోవచ్చును, కొన్ని సంవత్సరాలకు క్రిందట జననం మరణాల ధ్రువపత్రాలు గురించి సంబంధిత మండల తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో గారికి ప్రొసీడింగ్ ద్వారా పంపాల్సి వస్తుంది, అదేవిధంగా గ్రామంలో ఎక్కడికైనా వలస వెళ్లి రేషన్ బియ్యం తీసుకోకుండా వరుసగా మూడు నెలలు తీసుకోకపోతే అటువంటి కార్డు లబ్ధిదారులను హెూల్డ్ లో ఉంచడం జరుగుతుంది, గ్రామంలో ఇప్పటికే డేటా సర్వే ఈ కేవైసీ ఆధార్ ప్రకారం సర్వే చేసుకొని వారు ఉంటే సంబంధిత రేషన్ డీలర్ దగ్గరికి వెళ్లి ఈ కేవైసీ చేసుకోవడానికి వీలు ఉన్నదని తెలిపారు, గ్రామ సచివాలయంలో ఇంటర్నెట్ నెట్వర్క్ సౌకర్యము సరిగా లేకపోవడం వలన కొంతవరకు పనులు ఆలస్యంగా జరుగుతున్నాయి, వీటికి పై అధికారులతో మాట్లాడి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాల్సిందిగా సచివాలయ సిబ్బంది తెలిపారు, హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ గ్రామంలో బీపీ షుగర్ మరియు రక్తహీనత వాటికి సంబంధించిన రోగాలను పరీక్షించి రోగులకు హాస్పటల్ తగిన మందులు మంజూరు చేస్తున్నాము కొంతమేరకు (పీ ఎంఎస్ఏ) సర్వే గ్రామంలో తిరిగి సర్వే చేయడం జరుగుతున్నది, మరియు గ్రామ సమీపంలో దూరంలో ఉన్న హాస్పిటల్ 60 సంవత్సరాల పైబడిన, చిన్నపిల్లలు,వారు రావడానికి కొంతమేరకు ఇబ్బంది పడుతున్నారు, మరి ఎండాకాలంలో ఎండలు తీవ్రంగా ఉండడం వలన బయటకి వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తెల్లని పలుచని నూలు వస్త్రములు ధరించవలెను, పిల్లలను బయట తిరగకుండా తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీటిలో కలుపుకొని ఎక్కువ తాగడం వలన కొంతమేరకు ఎండ నుండి ఉపనాశనం కలుగుతుంది. అదేవిధంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి హాస్పిటల్ నందు కనీస సౌకర్యానికి కూడా లేవని మరియు అందులో కాళ్లకృత్యాలు తీర్చుకోవడానికి నీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం లేదు అని గ్రామసభనందు మేడం దేవకుమారి వారి యొక్క ఆవేదన వ్యక్తం చేశారు, ఇందుకు గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ తెలిపారు, త్వరలోనే నీటి సౌకర్యం కల్పించి విద్యుత్ సౌకర్యం కూడా అధికారులతో మాట్లాడి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని వార తెలిపారు. గ్రామపంచాయతీ సమీపంలో త్రాగునిరు వృథా చేయకుండా ఉదయం సాయంత్రం వేళల నీటి వాడకంలో తగిన సమయ పాలన పాలిస్తే నీరు వృథా కాకుండా అందరికీ ప్రజలందరికీ సౌకర్యంగా ఉంటుంది అని పంచాయతీ సెక్రెటరీ నగేష్ తెలిపారు, అదేవిధంగా గ్రామాలలో కొన్నిచోట్ల వీధిలైట్లు వెలగడం లేదని గ్రామసభలో ప్రజలు అధికారులకు, గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకురావడం జరిగింది, త్వరలో ఏర్పాటు చేస్తామని సర్పంచ్ తెలిపారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌర విద్యుత్పవర్ ఎనర్జీ సిస్టం,సబ్సిడీ విధివిధానాల గురించి తెలిపారు, గ్రామపంచాయతీలో సంబంధించిన ఇంటి, నీటి కులాయి, పన్నులు త్వరలోనే వసూలు చేయడం ప్రారంభిస్తామని గ్రామపంచాయతీ అధికారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి,ఒడ్డుప్రశాంతి,ఏరాసు చిన్న రఘు స్వామి రెడ్డి, ఎద్దుల రామిరెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షురాలు సుభద్రమ్మ,నాగలక్ష్మమ్మ, సచివాలయ సిబ్బంది మహిళ పోలీస్ అమల,వెలోరే అసిస్టెంట్ శ్రావణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సువర?, డిజిటల్ అసిస్టెంట్ మద్దిలేటి, రైతు సేవా కేంద్రం ప్రతినిధి నాగార్జున రెడ్డి, విద్యుత్ శాఖ ప్రతినిధి రమేష్, అంగన్వాడి టీచర్లు,విజయలక్ష్మి పద్మావతి,రాజేశ్వరమ్మ,పుల్లమ్మ, ఆరోగ్యశాఖ సిబ్బంది దేవ కుమారి,ఆలీ భాష,ఆశా వర్కర్లు, లలితమ్మ వెంకటేశ్వరమ్మ మద్దమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతి విశేష కృషి చేసిన మహనీయ వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే



**-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**-514 మంది లబ్ధిదారులకు రూ.12.37 కోట్ల సబ్సిడీ**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 .పల్లె వెలుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం సమీపంలో ఉన్న సమీకృత ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతోత్సవ సభ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ తో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు. కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారుజిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఏప్రిల్ మాసంలో ముగ్గురు మహనీయుల జయంతోత్సవాలు 5వ తేదీన డా.బాబు జగ్జీవన్, 11వ తేదీన మహాత్మ జ్యోతిబా పూలే, 14వ తేదీ అంబేద్కర్ జయంతిలు ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. ఈ జయంతోత్సవాల కార్యక్రమాలను వసతి గృహాల్లోనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. అందుకే మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతిని సమీకృత ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా ఏప్రిల్ 14వ తేదీన కూడా డా.బిఆర్. అంబేద్కర్ గారి జయంతిని కూడా సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే గారిని జయంతి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా గుర్తు పెట్టుకొని వారు చేసిన సేవలను గుర్తెరిగి వారి జయంతి ఉత్సవాలను జరుపుకోవడం అంటే వారి కృషి స్ఫూర్తినీయమన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే గారి కుటుంబం మహారాష్ట్రలోని ఒక గ్రామంలో కొంత భూమి ఉండేదని అందులో కూరగాయలు, పూల పెంపకం చేపట్టడం ద్వారా వారి పేరు చివరన పూలే అని రావడం జరిగిందన్నారు. చిన్నతనంలో తల్లి చనిపోవడం వల్ల తనకున్న తెలివి తేటలను సమాజం గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత విద్యను అభ్యసించడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్త్రీ విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం వల్ల స్త్రీలు వారి కాళ్ల మీద వారు నిలబడేలా కృషి చేయడం జరిగిందన్నారు. అందుకు తన భార్య సావిత్రి బాయి పూలే గారిని విద్య వైపు ప్రోత్సహించి, 1848లో బాలికల కోసం పాఠశాలను ప్రారంభించి అందులో ఉపాధ్యాయురాలుగా వారిని ప్రోత్సహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వివక్ష నిర్మూలన కోసం ఎన్నో పుస్తకాలను రచించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వివక్షతను పూర్తిగా నిర్మూలించడానికి సమీకృత ప్రభుత్వ వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా పిల్లలకు చిన్నతనం నుండే కుల వివక్షతను లేకుండా పెరిగే అవకాశం ఉంటుందన్నారు.కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగిన ఒక సంఘటన జిల్లా కలెక్టర్ వివరిస్తూ తమిళనాడు నుండి వచ్చిన ఒక మహిళ వారి పిల్లలను పాఠశాలలో చేర్చే సమయంలో మీ కులం ఏంటి అని పాఠశాల సిబ్బంది అడుగగా “నో క్యాస్ట్” అని చెప్పడం జరిగిందని, అప్పుడు సదరు సిబ్బంది వారిని పాఠశాలలో చేర్చుకోవడానికి నిరాకరించారని, అప్పుడు వారు న్యాయం కోసం హైకోర్టు, సుప్రీమ్ కోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం ఆదేశాల మేరకు నో క్యాస్ట్ సర్టిఫికేట్లు ఇవ్వాలని తహశీల్దార్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న తరుణంలో వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి చేయూతను ఇవ్వడం జరుగుతుందన్నారు.



ఈ సంవత్సరంలో బిసి కార్పోరేషన్ ద్వారా 2156 ఎళీళీణాలు, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 954 ఎళీళీణాలు, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 1920 ఎళీళీణాలు ఇచ్చి వారికి స్వయం ఉపాధి ద్వారా ఎళీళీణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 514 యూనిట్ల లబ్ధిదారులకు అనుమతులు మంజూరు చేస్తూ 12 కోట్ల 37 లక్షల 50వేల రూపాయల సబ్సిడీ అందరీ సహకారంతో మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కార్పొరేషన్, సంక్షేమం ద్వారా వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదే విధంగా సమీకృత ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో టాయిలెట్స్, త్రాగు నీరు, ఫ్లోరింగ్ సరిగ్గా లేవని వసతి గృహం సిబ్బంది గతంలో తెలుపగా యూనియన్ బ్యాంకు వారు ముందుకు వచ్చి టాయిలెట్స్ ను పూరి చేసినందుకు ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా రానున్న 15 రోజుల్లో త్రాగు నీరు, ఫ్లోరింగ్ కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పి4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్స్ పార్టనర్ షిప్) కాన్సెప్ట్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందుకు అందరూ ముందుకు వచ్చి వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా బిసి, ఈడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా 514 మంది లబ్ధిదారులకు స్వయం ఉపాధి పథకం క్రింద రూ.12.37 కోట్ల మెగా చెక్కును అందజేశారు. అనంతరం సమీకృత ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో మరమ్మత్తులు చేసిన టాయిలెట్స్ ను మంత్రి, జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం బిసి సంఘాల నాయకులు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నాగ శేషుయాదవ్, గోవిందనాయుడు, గుర్రంలక్ష్మి, గౌరి, బోయ రామకృష?, ఇతర సంఘాల నాయకులు తదితరులు మహాత్మ జ్యోతిరావు పూలే సమాజ అభివృద్ధి, విద్యాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.ఓబులేసు, బిసి కార్పోరేషన్ ఈడి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## గురువారం రాత్రి కురిసిన వర్షానికి, ఈదురు గాలులకు... కూలిన బొప్పాయి చెట్లు



కళ్యాణ్ దుర్గం అనంతపురం జిల్లా ఏప్రిల్ 11 పల్లె వెలుగు కళ్యాణ్ దుర్గం మండలం బాల వెంకటాపురం గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షం, ఈదురు గాలులకు నాలుగు ఎకరాల పొలంలో 4600 మొక్కలు సాగు చేసిన బొప్పాయి చెట్లు నేలకొరగాయని రైతు దాసరి అంతేష్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను పెట్టుబడి పెట్టి సాగుచేసిన బొప్పాయి చెట్లు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. చెట్లకున్న ఆకులు పూత మొత్తం పోయిందని ప్రభుత్వం సహాయం చేయాలని విన్నవించుకున్నారు.

## పిహెచ్ సిని ఆకస్మిక తనిఖీ.



బేతంచెర్ల ఏప్రిల్ 11( పల్లె వెలుగు బేతంచెర్ల మండలం ఆర్ఎస్.రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆర్బిఎస్కె నోడల్ అధికారి డాక్టర్ కాంతారావు నాయక్ మరియు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సుదర్శన్ బాబులు శుక్రవారం నాడు తనిఖీ చేశారు.సంక్రమణ, అసంక్రమణ వ్యాధులు,వాటి సర్వే నిర్వహణ గురించి, రహిమాపురం గ్రామం లో పరిశీలించారు.ఆరోగ్య కేంద్రం లో వాక్సిన్ నిల్వలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ అలీం, గఫార్, స్వర?మంజరి, రాజ్యలక్ష్మి, ఫార్మసిస్ట్ ఇక్బాల్, ఎఎన్ఎం రామలక్ష్మి, అనిత, సౌమ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లాష్.. ఫ్లాష్..

### అక్రిడిటేషన్ల జీవో రెడీ!

ఈ నెల15వ తేది తరువాత జర్నలిస్ట్ అక్రిడిటేషన్లకు సంబంధించి జీవో వచ్చే అవకాశం ఉంది. పకడ్బందీగా పలు రకాల మార్పులతో ఈ జీవో రూపొందించినట్టు సమాచారం. కనుక ప్రభుత్వం జీవో విడుదల చేసిన వెంటనే జర్నలిస్టులు ఆన్లైన్ లో కొత్త ఫార్మాట్లో వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.

## రెండవ శనివారం యధావిధిగా రిజిస్ట్రేషన్లు...

**ప్రజలు సద్వినియోగం చేసుకోండి..**

**ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5:30 వరకు సేవలు...**

**స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డి ఐ జి కళ్యాణి..**



కర్నూలు , ఏప్రిల్ 11 పల్లె వెలుగు : ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండవ శనివారం ఏప్రిల్ 12న కూడా ఉదయం 11 నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయాలు అన్ని పనిచేయాలని ఆదేశించిన నేపథ్యంలో, కర్నూల్ మరియు నంద్యాల జిల్లాల పరిధిలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యా కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గం.ల వరకు ఈ రెండవ శనివారం ఏప్రిల్ 12న పనిచేస్తాయని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ, కర్నూలు శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శాఖకు సంబందించి రిజిస్ట్రేషన్ తో సహా అన్నీ సేవలు పొందవచ్చును అన్నారు. అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయం రెండవ శనివారం అయినా పనిచేస్తాయని, ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని డీఐజీ తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలలో సిబ్బంది అందరూ ఉండి రిజిస్ట్రేషన్ చేస్తారని డీఐజీ పేర్కొన్నారు.

# ఆల్ ఇండియా స్థాయిలో రాణిస్తున్న రావూస్ విద్యార్థులు.

**రాయలసీమలో మొదటి కోచింగ్ సెంటర్ రావూస్ .**

**రావూస్ కళాశాల 34 ఏళ్లుగా జిల్లా మొదటి స్థానం రావడం నా పూర్వజన్మ సుకృతం.**

**నంద్యాల ప్రజలు,తల్లిదండ్రులు ఎంతో మంచివారు.**

**అభివృద్ధి చేయడానికి వచ్చినవారికి భరోసా కల్పిస్తారు.**

**అభివృద్ధిని పరుగు పెట్టిస్తారు...**

**హృదయపూర్వకంగా హత్తుకుంటారు.**

**ఇంటర్ నుంచి డైరెక్ట్ గా ఇంజనీరింగ్ సీటు ఎస్ .ఆకాష్ రెడ్డి సాధించారు.**

నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 11 పల్లె వెలుగు ) రాయలసీమ జిల్లా పరిస్థితులు...సాగు,త్రాగునీరు కు సరైన వసతులు లేని పరిస్థితి...చదువుకుందామంటే సరైన కోచింగ్ సెంటర్లు లేని రాయలసీమ...పంటలు పండిద్దామంటే సరైన నీటి వసతి కరవు...మంచి చదువు చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.రాయలసీమలో నివసిస్తున్న ఎందరో విద్యార్థులు కోచింగ్ సెంటర్లు లేక ఇబ్బందులు పడే సమయంలో ఆపదారేదవుడిలా ఏ.ఏం.వి.అప్పారావు నంద్యాలకువచ్చారు.విజయవాడ,గుంటూరు,నెల్లూరు,హైదరాబాద్ ప్రాంతాల్లో కోచింగ్ సెంటర్లలో పనిచేశారు.రాయలసీమలో ఒక్క కోచింగ్ సెంటరు లేదని గ్రహించారు.నంద్యాల ప్రాంతంలో కె.సి.కెనాల్ పై ఆధారపడి పంటలు వేసుకునే పరిస్థితి.ప్రజలకు సరైన ఆదాయమార్గాలు లేక కోచింగ్ సెంటర్లబులేక చదువులో వెనకపడ్డారు.నంద్యాల ప్రజల మనసత్వం గ్రహించిన అప్పారావు మదిలో ఆలోచన రావడంతో 1986 లో రాయలసీమలో మొట్టమొదటి సరిగా రావూస్ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటుచేశారు.నంద్యాల ప్రజలు ఎంత మంచివారు అంటే అభివృద్ధిచేయడానికి వచ్చినవారిని మనసారా కలుపుకొని వారి విజయానికి సహకరిస్తారు.అభివృద్ధిచేయడానికి వచ్చినవారికి భరోసా కల్పిస్తారు.అభివృద్ధి పరుగులు పెట్టడానికి హృదయపూర్వకంగా హత్తుకుంటారు. రావూస్ విజయాత్ర పరంపరంగా సాగడానికి ప్రజలు,తల్లిదండ్రులు సహకారం అందించడంతో పూర్వజన్మ సుకృతం అని హర్షం వ్యక్తంచేశారు.ఆల్ ఇండియా స్థాయిలో ఇంటర్ నుంచి నేరుగా ఇంజనీరింగ్ సీటు ఎస్.ఆకాష్ రెడ్డి సాధించడం గర్వకారణం.రాష్ట్రంలో మరే కళాశాలకు దక్కని గౌరవం గత 34 ఏళ్లుగా జిల్లా స్థాయిలో మొదటి స్థానం రావూస్ కళాశాలకే దక్కడం విశేషం.ప్రతి ఏటా అన్ని విభాగాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.రావూస్ కళాశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడం వెన్నతో పెట్టిన విద్య.రావూస్ కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకున్నవారికి ఉజ్వలభవిషత్తు ఉంటుంది.2024 లో 40 మంది విద్యార్థులు యూనివర్శిట్యుంజన్రింగ్ కళాశాలల్లో సీట్లు సాధించడం విశేషం.జే.ఈ.ఈ,నీట్,ఎఫ్ సెట్,అగ్రికల్చర్ ఫార్మసీ విభాగాల్లో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు మంచి ర్యాంకుల్లో ఉత్తీర?త సాధిస్తున్నారు.ఈ ఏడాది దాదాపు 800 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకోవడం విశేషం.ఈ ఏడాది సైతం రావూస్ విద్యార్థులు విజయదుంధుభి మోగిస్తారు



అనడానికి అతిశయోక్తి లేదని చెప్పకనే చెప్పవచ్చు.రావూస్ కళాశాల వచ్చినప్పటి నుంచి ఎందరో విద్యార్థుల జీవితాలకు పునాదులు వేశారు.విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నా,క్రింద పడిపోవాలన్నా బేస్ ఇంటర్ చదువులే.రావూస్ లో చదివే విద్యార్థులకు చదువు,ర్యాంకులతో పాటు,భవిషత్తు ను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థికి అర్థం అయ్యేలా లోకజ్ఞానం చెప్పడం విశేషం.రావూస్ విద్యార్థులు ఈ ఏడాది మంచి ర్యాంకులు సాధించాలని ప్రతి విద్యార్థికి అల్ ద బెస్ట్ చెపుదాం.

## జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్ ఎంపీ ఎమ్మెల్యే



అనంతపురం అర్బన్ ఏప్రిల్ 11 పల్లె వెలుగు దినపత్రిక అనంతపురం జిల్లా పరిషత్ లో మహాత్మ జ్యోతిబా పూలె 199 వ జయంతి శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డిఓకేశవ నాయుడు, సీఈఓ రామచంద్రారెడ్డి, బీసీ వెలోరే డీ డీ కుష్బూ కొఠారి, ప్రజా ప్రతినిధులు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతీ రావు పూలే జయంతిని నిర్వహించిన మాల మహానాడు

బేతంచెర్ల ఏప్రిల్ 11( పల్లె వెలుగు . ఆధునిక భారత సామాజిక విప్లవయ్యోధుడు. మహాత్మ రాష్ట్రపిత జ్యోతీరావు పూలే జయంతిని బేతంచేర్ల పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాల మహానాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు బొల్లి మద్దిలేటి మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారు అని అన్నారు.1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారు.%ళి1రిళి2ర% అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన ఆధునిక భారత సామాజిక విప్లవయ్యోధుడు. మొదటి సంస్కర్త కూడా ఆయనే. ఈ కార్యక్రమంలో రేగిమాని చిన్న సుబ్బయ్య, సత్యం, శివ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిబాపూలే : పట్నం రాజేశ్వరి



డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 11 మహిళలకు ఆదర్శనీయులు జ్యోతిబా పూలే అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందలి మహాత్మ జ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికల నందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ,డోన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే గారి198 వ జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు విగ్రహాల దాత, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ వసుంధర దేవి యస్సీ యస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మిడి లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళల విద్య కొరకు పాటుపడిన మహోన్నతమైన మహనీయులు జ్యోతిబా పూలే అని ఆమె అన్నారు. తన భార్య అయిన సావిత్రిబాయిపూలే కు చదువు నేర్పించి ఆమెను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆమె ద్వారా మహిళలకు విద్యనందించి మహిళలను గౌరవించిన జ్యోతిరావుపూలే మహిళలకు ఆరాధ్యదైవం అని ఆమె తెలిపారు. మహిళలు, క్రింది కులాల వారు చదువుకుని విజ్ఞానవంతులు అయితేనే సామాజిక చైతన్యం కలుగుతుందని, సామాజిక చైతన్యం వచ్చినపుడే బహుజనులు అభివృద్ధి వైపు అడుగులు వేయగలరని పూలే ఆశించారని ఆమె అన్నారు. బహుజన కులాల అభివృద్ధి కోసం జీవితాన్ని అర్పించిన మహాత్మా జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28 వ తేదీన కన్నుమూశారు. ఆ మహనీయుల ఆలోచనలతో, వారి ఆశయాల కోసం బహుజనులు అందరూ ఏకమై కృషి చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, గుత్తి మండల అధ్యక్షురాలు సుంకమ్మ, షేకున్ బి, లక్మేశ్వరి, ఖాసీంబీ దస్తగిరమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు

**మండల వైశాధికారి కే మహేష్**

కొత్తపల్లి- పల్లె వెలుగు : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీపై ఇస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు మండలానికి ట్రాక్టర్ పనిముట్లు 22 మంజూరవగా ఇప్పటివరకు 7 పనిముట్లకి రైతులు దరఖాస్తు చేసుకున్నారు, అలాగే పవర్ స్ప్రేయర్లు 16 మంజూరు అవ్వగా 4 కి దరఖాస్తు చేసుకొన్నారు, బ్రష్ కట్టర్ 1 కి, రోటవేటర్1 మంజూరు అవ్వగా 1 దరఖాస్తు రైతులనుంచి దరఖాస్తులు అందినవి. ఇంకా ట్రాక్టర్ పనిముట్లు, స్ప్రేయర్ల్ కావాల్సిన రైతులు గ్రామంలోని రైతు సేవ కేంద్రం సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది.



# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

**డోన్,పల్లె వెలుగు ఏప్రిల్ 11**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు హాజరయ్యారు. బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం 11వ తేదీ డోన్ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పూలే దంపతుల విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలతో అలంకరింపజేసి జ్యోతి ప్రజ్వలన గావించి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు భూమా నాగన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గార్లపాటిమద్దిలేటి రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు షేక్ షమీం బేగం స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మద్దమ్మ డోన్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ బద్దల సుబ్బలక్ష్మి మహిళా సంఘం నాయకురాలు సూర్య పద్మావతి, చాముండేశ్వరి, మాధవి లత,బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు భాష్యం సోమన్న గౌడ్, జయ మనోజ్ కుమార్ గుడుపల్లి రవికుమార్ఊటకొండబోయ చిన్న మద్దయ్య, ఆర్టిఓ ఏజెంట్ మోహన్ చిట్టిబాబు,ఎన్ ఈ రఘు గౌడ్ ఫుడ్ ఈ సందరరేగా ఈ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ మహిళా దినోత్సవం రోజు సావిత్రిబాయి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అసెంబ్లీలో పాస్ చేసి ప్రకటించడంలో దేశానికి ఆదర్శమని అదే విధంగా జనగణనలోబీసీ కులగననా చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడము దేశానికి ఆదర్శమని భారత దేశంలో మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం భారతదేశం మొదటి ఉపాధ్యాయులని ఆదర్శంగా మహిళా దినోత్సవం రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా తీర్మానం చేయడము



చరిత్రమైన విషయమని అదేవిధంగా కులదనంలో బీసీ గణన చేపట్టాలని తీర్మానం చేయడము దేశానికి ఆదర్శం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన తెలియజేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాముని దేవాలయం సందర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి



**పల్లె వెలుగు ఏప్రిల్ 11** డోన్ మండలం దేవరబండ గ్రామం రాముని దేవాలయం పనులను అడిగి తెలుసుకున్నారు. బుగ్గన అర్జున్ రెడ్డి శుక్రవారం పర్యటించారు.కార్యక్రమంలో ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఎర్రి స్వామి,మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్,నంద్యాల జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు,డోన్ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్,దినేష్ గౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి



**వేంపల్లి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** మహాహ్మా జ్యోతి రావు పూలే గొప్ప సంఘ సంస్కర్త,సామాజిక విప్లవ కారుడని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు పూలే 198 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ 175 సంవత్సరాల క్రితం సమాజం లో అంటరానితనం,అస్ప ృశ్యత ఎక్కువగా వున్న రోజుల్లోనే వాటి నిర్మూలన కోసం పూలే నిర్విరామ క ృషి చేశారన్నారు. స్త్రీలకు,అణగారిన వర్గాలవారికి చదువు ఎందుకు అనే రోజుల్లోనే స్త్రీ విద్యా వ్యాప్తికి,అణగారిన వర్గాలవారు అభ్యున్నతి కోసం పూలే క ృషి చేశారు. పూలే జీవితచరిత్ర ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, సూార్తిదాయకం అని తులసి రెడ్డి,ధ్రువకుమార్ రెడ్డి లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ క ృష?, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా,డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,బద్రి,నాగరాజు, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పాలనకు, విధానానికి వ్యతరేఖంగా ఆవిర్భావించిన సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం



**పల్లె వెలుగు ఏప్రిల్ 11**డోన్ పట్టణం కోట్ల వారి పల్లె, డోన్ మండలంలోని యర్రగుంట్ల, గ్రామం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆవిరావేంచి 89సంవత్సరాలు పూర్తి చేసుకొని 90వ సంవత్సరంలోకి సందరరేగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షలు సుబ్బారాయుడు, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కోయలకొండ నాగరాజు, మండల రైతు సంఘం అధ్యక్షులు, కార్యదర్శి నాగమద్దయ్య, వెంకట్రాముడు లు మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా, ఫ్యూడల్ జమిందారి విధానానికి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ పోరాటంలో భాగంగా %ూ×ఖు% 1936 లో ఆవిరవేంచిందని వారు తెలిపారు. నాడు బ్రిటిష్ వలస దోపిడీకి, ఫ్యూడల్ జమిందారి దోపిడీకి వ్యతిరేకంగా రైతాంగ ప్రయోజనాల కొరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాడిందని. నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం అప్పటి నుండి నేటి వరకు కొనసాగిస్తున్నదని, నిరంతరం రైతుల సమస్యలపైన అలుపెరగని పోరాటాలు చేస్తుందని వారు అన్నారు, భారత ప్రభుత్వం అమెరికన్ సామ్రాజ్య వాదానికి లొంగిపోయి భారత రైతుల ప్రయోజనాలను అమెరికా ఆర్థిక ప్రయోజనాలకు బలి పెడుతున్నది. సి2ం50% ప్రకారం రైతులు పండించే పంటలకు మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించేందుకు నిరాకరిస్తున్నది. వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులలో కోతలు విధిస్తున్నది. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నది. రైతాంగ ప్రయోజనాలను నిరాకరిస్తున్నది. రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ అడుగు జాడలలో నడుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు పెట్టుబడి సహాయం 20,000 రూపాయలు తక్షణమే రైతులకు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఘనంగా రైతు సంఘం ఆవిరావే దినోత్సవ జెండా ఆవిష్కరణ మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షలు సుబ్బారాయుడు, కోట్లవారి పల్లెలో రైతు సంఘం మండల అధ్యక్షులు నాగమద్దయ్య లు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ నేపథ్యంలో రైతు సంఘం (%ూ×ఖు%) 90వ వార్షికోత్సవాల సందర్భంగా గ్రామ, గ్రామానా రైతుసంఘం (%ూ×ఖు%) జెండాలు ఎగురవేసి రైతాంగ పోరాటాలను ముందుకు తీసుకువెళతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బాస్కర్ రెడ్డి.శ్రీకాంత్, టీ శివరాం,రామాంజనేయులు,చిప్పగిరి శ్రీరాములు, రాంపల్లె సుంకన్న, మల్లి, రామక్రిష?, బాలరాముడు, రాము,మిద్దె రామలక్ష్మి, ఆలా రాజు, నడిపి గిడ్డయ్య, రామ సుబ్బయ్య, గోపాల్ తదితర రైతులు పాల్గొన్నారు.

## గుంటూరు... పల్నాడు....టచ్ చేస్తూ హైదరాబాద్ కు నాలుగు లైన్ల నేషనల్ హైవే.. రూ.1,064 కోట్లతో ఏపీ లో శ్రీకారం



**అమరావతి పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన నేషనల్ హైవేల పనులు వేగవంతం అయ్యాయి.. పల్నాడు జిల్లా నుంచి గుంటూరు జిల్లా మీదుగా బాపట్ల జిల్లాకు వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు 167ఏ జాతీయ రహదారి రూ.1,064.24 కోట్లతో నిర్మాణం జరుగుతోంది.. ఈ ఏడాది ఆఖరికి హైవే పూర్తవుతుందని భావిస్తున్నారు. నేషనల్ హైవే 167ఏ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు నిర్మాణం వేగంగా సాగుతోంది. ఈ హైవే వాడరేవు నుంచి కారంచేడు, పర్చూరు, చిలకలూరిపేట, నరసరావుపేట మీదుగా పిడుగురాళ్ల దగ్గర నకరికల్లు అడ్డరోడ్డు వరకు నిర్మాణం కొనసాగుతోంది. బాపట్ల జిల్లాలో దాదాపు 45 కిలోమీటర్ల మేర ఈ హైవే ఉండనుంది. ఈ రోడ్డు పూర్తయితే ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి హైదరాబాద్‌కు త్వరగా వెళ్లొచ్చు. అలాగే తెలంగాణ వైపు నుంచి చీరాల తీర ప్రాంతానికి పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే రైతుల నష్టపరిహారం అంశంపై అధికారులు స్పందించారు. భూసేకరణ జరగగానే యజమానులకు పరిహారంపై నోటీసులు ఇచ్చామని చెబుతున్నారు. గతంలో పరిహారం ఆలస్యమైందని.. కానీ కొంతకాలంగా రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఇప్పటికే మూడు దఫాల్లో పరిహారం అందజేశామని.. కోర్టు వివాదాలు, అగ్రిమెంట్‌లను పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. త్వరలోనే తప్పకుండా అందరికీ పరిహారం అందేలా చేస్తామంటున్నారు.

# జీవో 107,108 రద్దు చేయాలి ఏఐఎస్ఎఫ్

### రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం
### యువగలం పాదయాత్రలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**నంద్యాల ప్రతినిధి:: ఏప్రిల్ 11పల్లె వెలుగు** నంద్యాల పట్టణంలో నిట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థుల తో సమావేశం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది...ఈ సందరరేగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ గారు మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా నీట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని,గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 107,108 ను రద్దు చేస్తాను అనీ ,రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు న్యాయం చేస్తామని,వైద్య విద్యను పేదలకు దూరం చేసే విధంగా జీవో నెంబర్ 107 108 తీసుకువచ్చి వైద్య విద్యను కోట్ల రూపాయలకు అమ్ముతుండడంతో పేద విద్యార్థులు, అర్హులైన విద్యార్థులు మెడికల్ సీట్లు రావడంలేదని, రిజర్వేషన్ ప్రకారం విద్యార్థులు వారికి రావాల్సిన కోట సీట్లు కోల్పోతున్నారు ఇప్పటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ జీవోలను రద్దు చేస్తూ ప్రతి పేద విద్యార్థికి వైద్య విద్యను అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు,తక్షణమే పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే జీవో నెంబర్ 107 108 రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున



ఉద్యమాలు చేసి గత ప్రభుత్వానికి పట్టిన గతే మీ ప్రభుత్వానికి పట్టే విధంగా అడుగులు వేస్తామని వారు హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శశిధర్ రెడ్డి, ప్రవీణ్,మల్లికార్జున తదితర విద్యార్థులు పాల్గొన్నారు....

## కుప్పంలో జ్యోతిరావు పూలే జయంతి

### రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి




**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ఏప్రిల్ 11 :** కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆర్టీసీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష క ృషి చేశారన్నారు. అంటరానితనం కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చెక్కునత్తం మణి మాట్లాడుతూ... 19వ శతాబ్దంలో ఆవిరవేంచిన సామాజిక విప్లవ మూర్తి ఆత్మ జ్యోతి రావు పూలే అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివ ృద్ధి కోసం విద్యాలయాలను స్థాపించారన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ...సమాజంలో మహిళల బానిస సంకెళ్లు తెంచి, స్వేఛా సమానత్వ హక్కుల కోసం పోరాడిన ఘనత పూలేకే దక్కుతుందన్నారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్, కుప్పం మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ బాబు, కుప్పం బి సీ సెల్ అధ్యక్షులు మురళి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ తహ సిల్దార్ కు వినతి పత్రం





**పాములపాడు ఏప్రిల్ 11 పల్లె వెలుగు –** :వక్ేబోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పాములపాడు మండల కేంద్రంలో మౌలానాలు అబ్దుల్ సుభాన్, ఆరిఫ్, ల ఆధ్వర్యంలో మైనారిటీలు జమ్మియా మసీదు ప్రాంతం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు శాంతియుత గా నిరసన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు షాజహాన్,వ్యవసాయ సంఘం నాయకులు, సామన్న, లు ముస్లిం సోదరులకు మద్దతు తెలిపారు ఈ సందరరేగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ేబోర్డు బిల్లుకు సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీలు దళితులపై కక్ష సాధింపు చేపడుతుందని వర్క్ బోర్డు బిల్లు తీవ్ర అన్యాయమని మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా 1954లో ఈ వక్ేచట్టాన్ని అప్పటి ప్రభుత్వం తీసుకు వచ్చింది. అయితే ఆ తర్వాత పలుమార్లు.. ప్రభుత్వం ఆ వక్ేచట్టాన్ని సవరించిందని . ఇందులో భాగంగానే 1995లో ఈ వక్ేచట్టాన్ని తొలిసారి సవరించిన సర్కార్.. మరిన్ని అధికారాలను కట్టబెట్టింది. ఆ తర్వాత 2013 లో కాంగ్రెస్ నేత ృత్వంలోని యూపీఏ 2 ప్రభుత్వం మరోసారి సవరణలు చేసింది. ఈ వక్ేచట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం.. వక్ేబోర్డులకు విశేష అధికారాలను కల్పించారు. ఈ బోర్డు నిర?యాలను ఏ కోర్టుల్లోనూ సవాల్ చేయలేని విధంగా.. ఎవరి ఆస్తులనైనా స్వాధీనం చేసుకునే విధంగా ప్రత్యేక అధికారాలు ఉంటాయని ఇలాంటి ప్రత్యేకమైన బిల్లును తూట్ల పొడిచి ముస్లిం ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందని మండిపడ్డారు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే వారు ఇబ్బందులు కాన రాలేదు కేవలం రాజకీయ స్వలాభాల కోసం ఇలాంటి ఏమేమైనా చర్యలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్షావలి, ఆఫీస్ అబ్దుల్ బషీర్,హాజీ మహబూబ్ బాషా, రసూల్, జంషీర్, ముర్తుజావలి,మొహమ్మద్ షఫీ, కాజా మొహిద్దిన్, టైలర్ భాష, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199 జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** .బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు.. శుక్రవారం కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, తదితరులు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ 1827 సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీ పుట్టిన మహాత్మా జ్యోతిబా పూలే గురించి దాదాపు 198 సంవత్సరాల తర్వాత మాట్లాడుకుంటూ, ఈరోజు ఆయన జయంతి ని ఒక పండగలాగా రాష్ట్రమంతా, దేశమంతా చేసుకుంటున్నామంటే, ఖచ్చితంగా ఆయన సమాజానికి ఎంతో మేలు చేసిన వ్యక్తి అని, అలాంటి మహనీయుని ఆశయాలకు అందరు పునరంకితం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహారాష్ట్రలో సతారా జిల్లాలో పుట్టిన ఆయన చిన్నతనంలో తల్లిని కోల్పోవడం, ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించకపోలేని స్థితిలో ఇతరులు సహాయం చేస్తే విద్యను అభ్యసించారన్నారు..200 సంవత్సరాల క్రితం సమాజంలో అప్పుడున్నటువంటి అస్ప ృశ్యత, అంటరానితనం, వర? వ్యవస్థ లు, స్త్రీ విద్యను అవకాశం లేని పరిస్థితుల్లో సమాజంలో ఒక విప్లవాని తీసుకొని వచ్చారన్నారు..ఇండియాలో సోషల్ రెవల్యూషన్ తీసుకొచ్చిన మొట్టమొదటి వ్యక్తి కాబట్టే, జ్యోతిబా పూలే ను సోషల్ రిఫార్మ్ రెవల్యూషన్ కి ఫాదర్ గా మనమందరం కొనియాడతామన్నారు... .. కొన్ని కొన్ని వర్గాలకు కొందరికి మాత్రమే ప్రయోజనాలు ఉండడం, మిగతా వారంతా వెనుకబడిపోవడం అటువంటి వాటికి ఆయన కారణాలను వెతికారన్నారు..ఆయన ఎంచుకున్న పంథా వల్ల తర్వాత చాలామందికి ఆదర్శప్రాయులు అయ్యారన్నారు.. ,వారి అడుగుజాడల్లో నడుస్తూ వెనుకబడి ఉన్న వారి అభివ ృద్ధికి మనం క ృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.. ఎస్సీ, ఎస్టీ , బీసీ ల అభివ ృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ లకు బడ్జెట్ ఏర్పాటు చేయడం, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందన్నారు.. బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకముల కింద 508 మందికి రూ. 11.77 కోట్లు ఇవ్వడం జరుగుతోందన్నారు.. జ్యోతిబా పూలే గారి విగ్రహం వద్దే సావిత్రిబాయి పూలే గారి విగ్రహం ఏర్పాటుకు, అలాగే మెట్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. అంబేద్కర్ భవన్ కి సంబంధించి 20 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగిందని, టెండర్లు కూడా అయిపోయి పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయన్నారు.. ఈ కల సాధ్యమైనంత త్వరగా నెరవేరుతుందన్నారు, బిర్లా గేట్ సర్కిల్లో త్వరలోనే సావిత్రిబాపూలే విగ్రహాలను ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. బీసీ వర్గాల కులాల వారందరూ ఖచ్చితంగా వారి పిల్లలను బాగా చదివించుకోవాలని తెలియజేశారు. బీసీలు విద్యాపరంగా చూసుకుంటే కర్నూలు పార్లమెంటు లో చాలా వెనకబడి ఉన్నారన్నారు. కావున బీసీలు అందరూ బాగా చదువుకొని, విద్యాపరంగా, ఆర్థికపరంగా, రాజకీయపరంగా అన్ని రంగాల్లో ముందంజ ఉండాలని ఎంపీ పిలుపునిచ్చారు. బీసీ కులాల వారి అభివ ృద్ధి కోసం మన ప్రభుత్వం ఎంతో క ృషి చేస్తుందన్నారు.. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతార జిల్లాలో మాల్య అనే అతిపెద్ద కుటుంబంలో జన్మించడం జరిగిందన్నారు.. ఆయనకి 9 నెలలున్నప్పుడే తల్లి చనిపోవడం జరిగిందని, ఆయన ఆర్థిక సమస్యల వల్ల చదువును కూడా చదువుకోలేకపోయారన్నారు... ఈరోజు ఎక్కడికి వెళ్ళినా విశ్వవిద్యాలయాలు అన్నిటికీ జ్యోతిరావు పూలే గారి పేరే కొనసాగించడం జరుగుతోందన్నారు... అంతేకాకుండా ముఖ్యంగా స్త్రీలు, మహిళలు చదువుకుంటేనే ఆ సమాజం బాగుపడుతుందనే ఉద్దేశంతోనే స్త్రీలకి మొట్టమొదటగా చదువు ను ప్రారంభించింది జ్యోతిరావు పూలే గారన్నారు.. మహానుభావుడైన డా. బి.ఆర్ అంబేద్కర్ కూడా జ్యోతిరావు పూలే గారే నాకు సూార్తిదాత ఆయనే ఆశయాలనే కొనసాగిస్తున్నానంటే జ్యోతిరావు పూలే ఎంత గొప్ప వ్యక్తి అనేది అర్థమవుతుంది అన్నారు. జ్యోతిరావు పూలే మహనీయుడు, చిరస్మరణీయుడు, మానవతావాది అన్నారు.. అటువంటి గొప్ప వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని తెలియజేశారు..

మన ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా బీసీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.. నామినేటెడ్ పోస్టులలో బీసీలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు... అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుండి బిసి, ఆర్థికంగా వెనుకబడిన వారికి, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకముల కింద 508 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయానికి సంబంధించిన 11 కోట్ల 77 లక్షల 50 వేల రూపాయల చెక్కును కలెక్టర్, కర్నూలు ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కే.ఈ.ప్రభాకర్, రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజయ్, బోయ వెలోరే డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మురళి,బోయ వెలోరే డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, కురువ వెలోరే డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరాముడు, నాయి బ్రాహ్మణ వెలోరే డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్, వాల్మీకి సంఘం స్టేట్ డైరెక్టర్ సంజమ్మ, రాష్ట్ర దళిత సమైక్య అధ్యక్షుడు శ్రీనివాసులు, వివిధ సంఘాల బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# ఎమ్మార్వో కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

**ఆధునిక యుగ తథాగతుడు మహాత్మా జ్యోతిరావు పూలే**
**తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్**

మద్దిపాడు ఏప్రిల్ 11 పల్లె వెలుగు : మహాత్మ జ్యోతి రావు పూలే 198 జయంతి సందర్భంగా మద్దిపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ 'ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆధునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు' అని భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. దళిత, గిరిజన, బలహీనవర్గాలు, పేదల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా 'రాజ్యాధికార సాధనకే' కృషి చెయ్యాలని పూలే సూచించారు. ఆ సూచనను డా. అంబేద్కర్ మనస్ఫూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని బాబాసాహెబ్ ఆయన అన్నారు. భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారు. తల్లిదండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి అగ్రవర్?ల అహంకారానికి గురయ్యారు. పీష్వాల పాలనాకాలమది. క్రింది కులాల పిల్లలు కేవలం పశువులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారు. మట్టిపనులు చేసేవారు. పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారు. పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి మాలి అనే పేరు వచ్చిందని తెలిపారు అలాగే జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారు. ఏడేళ్ల వయసులో మరాఠా పాఠశాలలో చేరారు. ఇది సహించలేని అగ్రకులాలవారు పూలే కుటుంభంపై దాడి చేశారు. శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారు. వారి ఆగ్రహానికి గురికావలసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మధ్యలో మాన్పించారు. అవి బాల్యవివాహాల రోజులు. పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిభాయిని వివాహం చేసుకున్నారు. వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించేరు. ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాలు, పేదలు వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారు, శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో పాటు మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారు. పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా నియమించారు. సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంభం పట్ల అగ్రవర్?ల వారు పలు ఆంక్షలు విధించారు. అయినా పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాశాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు



పూలేని ఘనంగా సన్మానించారు. మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యాంగా నిర్మాత భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదిన్నాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజల కోసం, దళిత, గిరిజన జాతి కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలధర్మం చెందారు. దేశప్రజలు, ముఖ్యంగా మహారాష్ట్ర వసూలు పూలేని 'రాష్ట్రపిత'గా తమ మనసుల్లో నిలుపుకున్నారు. ప్రజల కోసమే జన్మించి, ప్రజల కోసమే శ్రమించి, ప్రజల కోసమే అమరులైన జ్యోతిరావు పూలేని దేశ ప్రజలు మహాత్ముడు అని గుండెల్లో పెట్టుకుని ఆరాధిస్తున్నారని తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి కిరణ్, వీఆర్వోలుదుద్దుగుంట రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, వీఆర్ఏలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఆరాధ్యదైవం మహాత్మా జ్యోతిబాపూలే



కర్నూలు పల్లె వెలుగు ..... మహిళలకు ఆదర్శనీయులు జ్యోతిబా పూలే అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. నంద్యాల జిల్లా డోన్ మండలం డోన్ పట్టణం నందలి మహాత్మ జ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికల) నందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ,డోన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే గారి198 వ జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు విగ్రహాల దాత, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ వసుంధర దేవి యస్సీ యస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మిడి లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళల విద్య కొరకు పాటుపడిన మహెూన్నతమైన మహనీయులు జ్యోతిబా పూలే అని ఆమె అన్నారు. తన భార్య అయిన సావిత్రిబాయిపూలే కు చదువు నేర్పించి ఆమెను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆమె ద్వారా మహిళలకు విద్యనందించి మహిళలను గౌరవించిన జ్యోతిరావుపూలే మహిళలకు ఆరాధ్యదైవం అని ఆమె తెలిపారు. మహిళలు, క్రింది కులాల వారు చదువుకుని విజ్ఞానవంతులు అయితేనే సామాజిక చైతన్యం కలుగుతుందని, సామాజిక చైతన్యం వచ్చినపుడే బహుజనులు అభివ ృద్ధి వైపు అడుగులు వేయగలరని పూలే ఆశించారని ఆమె అన్నారు. బహుజన కులాల అభివ ృద్ధి కోసం జీవితాన్ని అర్పించిన మహాత్మా జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28 వ తేదీన కన్నుమూశారు. ఆ మహనీయుల ఆలోచనలతో, వారి ఆశయాల కోసం బహుజనులు అందరూ ఏకమై క ృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, గుత్తి మండల అధ్యక్షురాలు సుంకమ్మ, షేకున్ బి, లక్మేశ్వరి, ఖాసీంబీ దస్తగిరమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు




డోన్, పల్లె వెలుగు ఏప్రిల్ 11జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు హాజరయ్యారు. బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం 11వ తేదీ డోన్ జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పూలే దంపతుల విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలతో అలంకరింపజేసి జ్యోతి ప్రజ్వలన గావించి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి గుండాల ఈశ్వరయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు భూమా నాగన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గార్లపాటిమద్దిలేటి రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు షేక్ షమీం బేగం స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ మద్దమ్మ డోన్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ బద్దల సుబ్బలక్ష్మి మహిళా సంఘం నాయకురాలు సూర్య పద్మావతి, చాముండేశ్వరి, మాధవి లత,బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు భాష్యం సోమన్న గౌడ్, జయ మనోజ్ కుమార్ గుడుపల్లి రవికుమార్ఊటకొండబోయ చిన్న మద్దయ్య, ఆర్టిఓ ఏజెంట్ మోహన్ చిట్టిబాబు,ఎన్ ఈ రఘు గౌడ్ ఫుడ్ ఈ సందర్భంగా ఈ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ మహిళా దినోత్సవం రోజు సావిత్రిబాయి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా అసెంబ్లీలో పాస్ చేసి ప్రకటించడంలో దేశానికి ఆదర్శమని అదే విధంగా జనగణనలోబీసీ కులగననా చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడము దేశానికి ఆదర్శమని భారత దేశంలో మొట్టమొదటిసారి తెలంగాణ ప్రభుత్వం భారతదేశం మొదటి ఉపాధ్యాయులని ఆదర్శంగా మహిళా దినోత్సవం రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా తీర్మానం చేయడము చరిత్రమైన విషయమని అదేవిధంగా కుల దనంలో బీసీ గణన చేపట్టాలని తీర్మానం చేయడము దేశానికి ఆదర్శం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆని ఆయన తెలియజేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సీఎం

## ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి దంపతులు



వైయస్ఆర్ జిల్లా చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 11 : నంది పత్రిక ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణ వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరితో కలసి సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంప్రదాయ పంచెకట్టులో ఆలయ ప్రవేశం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏకశిలా నగరి కోదండరామ స్వామి వారిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా దర్శనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులకు వేద పండితులు,అర్చకులు,టిటిడి దేవస్థాన సిబ్బంది, అధికారులు ఆలయ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఒంటిమిట్ట కోదండ స్వామి ఆలయ ప్రసిద్ధి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రంగ మండపంలో ముఖ్యమంత్రి దంపతులకు అర్చకులు వేద ఆశీర్వాదం చేశారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి దంపతులకు తిరుమల వేదపండితుల ఆధ్వర్యంలో విర్వహించే కల్యాణ వేదిక వద్దకు తరలివవెళ్ళారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ సీఎం రమేష్,టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు,టిటిడి ఈఓ శ్యామల రావు,జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, టిడిపి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



కర్నూలు పల్లె వెలుగు .. అంటరానితనానికి, కుల వివక్షకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించిన బహుజన తత్వవేత్త, సామాజిక దార్శనికుడు జ్యోతిరావు పూలే అని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా శ్రీ జ్యోతిబాయి పూలే జయంతి సందర్భగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామక్రిష?, స్వర?లత, సూరరంగ బాబు, డియస్ఓ క ృష? మేనేజర్, టిడ్కో అధికారి పెంచలయ్య, సిబ్బంది రాజు, రామంజీ, మోహన్, నాగరాజు, షబాన, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# టీడీపి సభ్యత్వ కార్డులపంపిణీ చేసిన డోన్ మాజీ ఎంఎల్ఎ.



బేతంచెర్ల ఏప్రిల్ 11 (పల్లె వెలుగు ). బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భగా సుజాతమ్మ కే.ఎస్.ఎస్ ప్రాధాన్యతను వివరించి, పార్టీ అభివ ృద్ధికి అది ఎలా దోహదపడుతుందో వివరించారు. కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను అనుసంధానంగా గమనించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, టీడీపి సీనియర్ నాయకులు బుగ్గన ప్రసన్న లక్ష్మి, పోలూరు రాఘవ రెడ్డి,బుగ్గన ఆనంద రెడ్డి, బి. వెంకట్రామి రెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, ఉన్నం చంద్ర శేఖర్ ఉన్నం , సుధాకర్ తిరుమలేష్ చౌదరి అంబాపురం సర్పంచ్ కె. శ్రీనివాసులు నాయుడు, మేకల నాగరాజు,రూబెన్, రామ్మూర్తి,టీడీపి మండల పట్టణ ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు టీడీపి సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు 1000 ఎకరాల్లో వరి పంట నష్టం



మహానంది, ఏప్రిల్ 11 పల్లె వెలుగు :- మహానంది మండలంలోని తమ్మడపల్లె,బొల్లవరం గ్రామాలలో గాలి వర్షానికి పడిపోయిన వరి పొలాలను నంద్యాల సహాయ వ్యవ సాయ సంచా లకులు రాజశేఖర్ శుక్రవారం సందర్శించారు. ఈ సంద ర్భగా ఆయన మాట్లాడుతూ. .మహానంది మండలంలో రబీ సీజన్లో 7,100 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు.దాదాపు 4 వేల ఎకరాలకు పైగా వరి కోతలు పూర్తి అయ్యాయని తెలి పారు. 1000 ఎకరాలు గాలి,వానకు వరి పంట పడిపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని,పంట నష్టం అంచనా ప్రాథమిక నివేదికను ఉన్నత అధికారులకు పంపడం జరుగుతుందన్నారు.రైతులు పొలంలో ఉన్న నీటిని కాలువల ద్వారా వెంటనే తొలగించాలని,అదేవిధంగా కట్టలు కట్టుకోవాలని సూచించారు.గింజ గట్టిపడిన పంటపై మొలకలు రాకుండా, ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు మధు,రైతులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఘనంగా 198 వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



గూడూరు పల్లె వెలుగు గూడూరు పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి చర్మకార వ ృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షులు కర్ర మాధవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జె మోహన్ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రేపల్లె పెద్దబాబు,మండల సహాయ కార్యదర్శి చనుగొండ్ల శేషన్న చర్మకార వ ృత్తిదారుల సంఘం పట్టణ కార్యదర్శి మధుబాబు మాట్లాడారు. వారు మాట్లాడుతూ అసమానతలు గల అనాగరిక భారత గడ్డపై దేశమేగర్వపడేలా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని అందించిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. తాను 1827 పూణేలో జన్మించిన ఆయన ఎంతో ఘోరమైన వివక్షకు అనుభవించారు అన్నారు. తన బ్రాహ్మణ స్నేహితుడైన వారితో కలిసి బ్రాహ్మణ పెళ్లికి వెళ్ళినప్పుడు అక్కడ జరిగిన అవమానాన్ని స్వయంగా అనుభవించారు అన్నారు. థామస్ పెయిన్ రచించిన మానవ హక్కులు పుస్తకము ద్వారా ఎంతో ప్రభావితం చెందినారు.తన జీవితాన్ని మహిళల అభివ ృద్ధి కోసం నిన్న జాతుల అభివ ృద్ధి కోసం అంకితం చేశాడు.స్త్రీ విద్యను ప్రోత్సహించి, తన భార్యకు చదువు చెప్పి తన భార్యనే దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యయరాలినిగా చేశాడు . శూద్రులు అతిశూద్రుల పట్ల బ్రాహ్మణీయ అమానుష్యమైన క్రూరమైన సూత్రాలను మహాత్మ జ్యోతిరావు పూలే అర్థం చేసుకొని, కులం మతం జాతి భేదాలు లేకుండా సహపంక్తి భోజనాన్ని ప్రోత్సహించాడు. వీరి దోపిడీ నుండి శూద్రులను అతిశూద్రులను విముక్తి చేయడమే ఈ సమాజం యొక్క లక్ష్యం అని మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారని అన్నారు. రైతుల అభివ ృద్ధి కోసం కార్మికుల అభివ ృద్ధి కోసం పోరాటాలు చేశారు.వితంతు మహిళల కోసం అనాధ శిష్యుల కోసం సంస్థను ఏర్పాటు చేసి వీరికి ఆశ్రయం కలగజేశారు అని అన్నారు. దేశంలోని యువత మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం క ృషి చేసి, దేశాన్ని ప్రపంచ స్థాయిలో ఉన్నత స్థానంలో ఉంచాలని కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు చర్మకార వ ృత్తిదారుల సంఘం నాయకులు మాధవరావు మాదన్న రాజు చిన్న మాధవరావు సురేషు శాంతరాజు శేఖర్ మధు ఎర్రమాధులు శివరాజు గిద్దయ్య మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# వైభోగం శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణ మహెూత్సవం



మహానంది, ఏప్రిల్ 11 పల్లె వెలుగు – మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి త ృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భగా శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు నరసింహచార్యుల బ ృందంచే వేదమంత్రోచ్చరణల మధ్య,మంగళ వాయిద్యాలు మోగుతుండగా,స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు.అంతకుముందే స్వామి,అమ్మవార్లను పట్టు వస్త్రాలు,ఆభరణాలతో అలంకరించి,రంగురంగుల పూలతో అలంకరించిన వేదికపైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యావాచనం, కంకణ ధారణ రక్షాబంధన్ , పాదపక్షాళన, జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ క్రతువులు నిర్వహించారు.భక్తుల గోవింద నామ స్మరణ మధ్య అర్చకులు నరసింహచార్యుల బ ృందం ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు.అనంతరం తలంబ్రాలు ఘట్టం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు.కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను చేశారు.అనంతరం గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రజలందరూ ఆలయ కమిటీ, శ్రీవారి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో ప్రముఖులు పూజలు



మహానంది, ఏప్రిల్ 11పల్లె వెలుగు – మహానంది పుణ్యక్షేత్రంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరసింహులు దంపతులు,నంద్యాల మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ విజయకుమార్ లు శుక్రవారం పూజలు నిర్వహించారు.ముందుగా వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామిఅమ్మవార్లను దర్శించుకుని,అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించి ,స్వామివారి జ్ఞాపికను అందజేయగా,వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి,తీర్థ ప్రసాదాలు అందజేశారు

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం!



వైఎస్సార్ జిల్లా చీఫ్ బ్యూరో, ఏప్రిల్ 11 పల్లె వెలుగు ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి సాయంత్రం 5.10 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ రోడ్డు మరియు రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. వీరితో పాటు ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సీ. ఆదినారాయణ రెడ్డి ,కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క ృష?చైతన్య రెడ్డి ,తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మరియు పోలిట్ బ్యూరో మెంబర్ ఆర్. శ్రీనివాసుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ ఎం. రవీంద్రనాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ఇంచార్జ్ సీ. భూపేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ సీ.జగన్మోహన్ రాజు,జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో వున్నారు. ఈ సందర్భగా ముఖ్యమంత్రి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించారు.

అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనేందుకు సాయంత్రం 5.17 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు



# మోడల్ స్కూల్స్ లో ప్రవేశ పరీక్ష తేదీ మార్పు




మహానంది, ఏప్రిల్ 11 పల్లె వెలుగు మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో 6 తరగతిలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశపరీక్ష ఈనెల 20వ తేదీకి బదులుగా 21వ తేదీన జరగనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.లక్ష్మణరావు తెలి పారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆ తేదీన ఈస్టర్ పర్వదినం ఉన్న కారణంగా 21వ తేదీకి పరీక్ష మార్పు జరిగినట్లు ఆయన తెలిపారు.తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి, 21వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారందరూ హాజరుకావాలని తెలిపారు

# వైభవంగా శ్రీ సుబుధేంద్ర తీర్థుల.. 54 వ జన్మదిన వేడుకలు

**-పీఠాధిపతులకు తులాభారం,**

**-గజమాలతో సత్కారిచిన శ్రీ మఠం అధికారులు**

**-శ్రీ మఠంలో హెూమాలు**

మంత్రాలయం, న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థల 54 వ పుట్టిన రోజు వేడుకలను శ్రీ గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు, శ్రీ మఠం అధికారులు సిబ్బంది శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి జన్మదినం సందరరేగా, గురుసార్వభౌమ సంస్కృవిద్యార్థులు పూర్వ శ్రమ తల్లి మంజుల బాయి , కుమారుడు అప్రమేయచార్యులు పవిత్ర తైలభాగం స్నానాలు తో ప్రారంభించారు. శ్రీ మఠం యాగశాల లో హెూమాలకు పూరా?హుతి నిర్వహించారు. అనంతరం మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి , ఇంజనీర్ కోనపూర్ సురేష్ , జోనల్ మేనేజర్ శ్రీ పతిచార్ , జే ప్రహ్లాద , నాగరాజు డాక్టర్ సుజాయీంద్ర , అసిస్టెంట్ ఇంజినీర్ బద్రి స్వామి , తదితర మఠం అధికారులు పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులకు గజమాల వేసి పుష్పాలతో ఘనంగా సత్కరించారు. అలాగే భక్తులు, మంత్రాలయం పుర వాసులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు సంస్థాన పూజల్లో భాగంగా శ్రీమూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బ ృందానికి విశేష పూజలు నిర్వహించారు పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులకు తులాభారం:- రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు జన్మదినాన్ని పురస్కరించుకుని కర్నూలు కు చెందిన మధుసూధన్ గుప్త , స్వర?గౌరి దంపతులు ఉంజాల మండపంలో పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులకు చెల్లం , కలకండ , పుష్పాలు తో తులాభారం నిర్వహించారు. వారిని పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు శేషవస్త్రం , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. పీఠాధిపతులు జన్మదిన సందరరేగా పలు సేవా కార్యక్రమాలు :- మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు జన్మదినం సందరరేగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా కర్నూల్ కు చెందిన యూనిట్ హెల్త్ ఎడ్యుకేషన్ సెంటర్ అధ్వర్యంలో లక్ష్మీనరసింహ వసతిగ



ృహం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని పీఠాధిపతులు ప్రారంభించారు. దాదాపు 1000 మంది రక్తదానం చేసినట్లు వారు తెలిపారు.అలాగే తులసివనంలో పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు మొక్కలను నాటారు . పర్యావరణ పరిరక్షణ పై భక్తులకు సందేశం ఇచ్చారు. భక్తులకు మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారపాలక అనంతస్వామి పి ఆర్ హెూనలి వ్యాసరాజు చార్ , బిందు స్వామి , జయతీర్థ స్వామి తదితరులు ఉన్నారు

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



పాములపాడు ఏప్రిల్ 11 పల్లె వెలుగు-: మహాత్మ జ్యోతిరావు పూలే (1827%--%1890) భారతదేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానాయకుడు. ఆయన జీవిత మిషన్ పూర్తిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఆర్ యస్ ఆర్ గోపాల్ అన్నారు. 1999 వ జయంతి సందరరేగా మండల కేంద్రమైన పాములపాడు లో జాతీయ బీసీ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించారు శుక్రవారం జయంతి వేడుకలలో భాగంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఆర్ఎస్సార్ గోపాల్ మాట్లాడుతూ ఆయన సామాజిక సేవ విశిష్టతను కొనియాడారు. అవిభక్త సమాజ స్థాపనకు క ృషి చేసారన్నారు.

జ్యోతిరావు పూలే శుద్రులు, అంచువుంపుల, దళితుల న్యాయ హక్కుల కోసం పోరాడారు. వారిని విద్యా, ఆర్థిక, రాజకీయంగా ఎదగటానికి మార్గం చూపారన్నారు

**స్త్రీ విద్యకు పునాది వేసారన్నారు.** ఆయన భార్య సావిత్రీబాయితో కలిసి తొలి బాలికా పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని ఇది భారతదేశంలో మహిళా విద్యా ఉద్యానికి గౌరవప్రదమైన ప్రారంభం అన్నారు.

**సత్యశోధక సమాజ స్థాపన (1873):** ఈ సంఘం ద్వారా కులవ్యవస్థ, బ్రాహ్మణాధిక్య వ్యతిరేకంగా ప్రచారం చేశారన్నారు సమాజంలో సమానత్వాన్ని స్థాపించడమే దీని లక్ష్యమన్నారు

బాల్య వివాహాలు, సతీ మరణం వంటి దురాచారాలను విమర్శించి, మహిళల హక్కుల కోసం వాదించారన్నారు బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీమోహన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలన్నారు రచనలు ద్వారా చైతన్యం గులాం గిరి" (1873) వంటి రచనల ద్వారా బ్రాహ్మణాధిపత్యంపై ఘాటైన విమర్శలు చేశారని సామాజిక చైతన్యానికి దారితీశాయాన్నారు

**ధార్మికసమానత్వం:** జాతి, కుల, లింగ భేదాలు లేకుండా ప్రతివారికి దేవుడి దర్శనం, ధార్మిక హక్కులుఉండాలని నమ్మారని అన్నారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘము మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ యాదవ్ మాట్లాడుతూమహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సమాజాన్ని సమానత్వ పథంలో నడిపించేందుకు మైలురాయి వేశారని అన్నారు. ఆయన సేవలు భారతదేశ సామాజిక న్యాయ చరిత్రలో చిరస్థాయి గా నిలిచి పోతాయని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి జాల రామ్మోహన్ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకుంటారన్నారు. ఆయన 1827లో ఈ రోజున మహారాష్ట్రలోని పూణే జిల్లాలో జన్మించారన్నారు. పూలే గారు భారత దేశంలో సామాజిక సమానత్వం, శిక్షణ, మరియు మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన ప్రముఖ సామాజిక సంస్కర్త అని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం కార్యదర్శి నాగేశ్వరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళా విద్యకు ఆద్యుడు%--% తన భార్య సావిత్రీబాయి పూలెతో కలిసి మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు కులమత భేదాలను ఎదుర్కొంటూ సమానత్వానికి అంకితమయ్యారు. శుద్రుల, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం క ృషి చేశారన్నారు. పలు రాష్ట్రాల్లో జ్యోతిరావు పూలే సేవలను గుర్తుచేసుకుంటూ సభలు, స్మారక కార్యక్రమాలు నిర్వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీ నాయకులు ప్రజా సంఘాలు నాయకులు, బీసీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# టిడిపి తోనే బీసీల అభివృద్ధి సాధ్యం.

## బీసీ భవన్ ల నిర్మాణం చేపట్టాలి.



పల్లె వెలుగు వెలుగోడు : మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా వెలుగోడు పట్టణం లోని వేంపెంట సర్కిల్ నందు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి జాతీయ బి. సి. సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్ మాట్లాడుతూ అణగారిన ప్రజల అభ్యున్నతికి, బాలికల విద్యాభివ ృద్ధికి , సమాజంలో ఉన్న రుగ్మతలను పోగొట్టడానికి విశేష క ృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని , సావిత్రిబాయి పూలే జయంతి రోజును మహిళా దినోత్సవం గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ నాయకులు కోరారు . చంద్రబాబు నాయుడు ప్రభుత్వము బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నామినేటెడ్ పదవులలోనూ, ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే లు , మంత్రులు గా పదవులు ఇచ్చిన ఘనత టిడిపి కే సాధ్యమని అన్నారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వము అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని , జన గణనలో కుల గణన చేపట్టాలని అన్నారు. కార్యక్రమం లో టిడిపి, బీసీ నాయకులు అంకన్న, నారాయణ, రాఘవేంద్ర ఇంతియాజ్, రాము , మధుబాబు, రంగయ్య, రవికుమార్, శేఖర్ పాల్గొని విజయవంతం చేశారు. అలాగే వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .

# బీసీల హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే

## ఐక్య వాల్మీకి పోరాట అధ్యక్షులు , జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న



మంత్రాలయం , ఏప్రిల్ 11 , న్యూస్ ) :బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఐక్య వాల్మీకి పోరాట అధ్యక్షులు , జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న అన్నారు. శుక్రవారం మంత్రాలయం లోని స్వగ ృహంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే అని , బీసీల హక్కుల కోసం పోరాటం చేసిన మహా యోధుడు, అన్నారు. బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని తన భార్య సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి భారత దేశపు మహిళా టీచర్ గా నియమించిన ఘనత ఆయనే దక్కిందన్నారు. అణగారిన వర్గాల బీసీల కోసం ఎన్నో త్యాగాలు చేశారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్లను పెంచడం పోయి, రిజర్వేషన్ శాతాన్ని తగ్గిస్తున్నారని మండిపడ్డారు. భారత దేశంలో కులగణన చేపట్టి బీసీలకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీల అందరికీ న్యాయం చేయాలని చట్టసభలలో( ఎమ్మెల్యే, ఎంపీ ) స్థానాలు బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బి వి రవిచంద్ర, వనికే గుర్రాజ్, అడవిరాగు, మిడిల్ దీన్నే రాగు, పులుకుక్క రాము, గాలి రాగు, పవన్, మరియు బీసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన

**ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామనే నమ్ముతున్నా**

**పూలే సూర్తితో సంక్షేమ పాలన సాగిస్తున్నాం**

**సంక్షేమంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత**

**సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే సహించం**

**చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**నూజివీడు నియోజకర్గంపై ప్రత్యేక శ్రద్ధ**

**ఆగిరిపల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతిచీఫ్ బ్యూరో , ఏప్రిల్ 11 పల్లె వెలుగురాష్ట్రంలో సుపరిపాలన అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, నాపైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాననే విశ్వాసం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి పదవి తనకు కొత్త కాదని, సమైక్యాంధ్రలో తాను చేసిన అభివ ృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తనకు వేరే ఆశలు లేవని, మీ ప్రేమాభిమానాలు ఉంటే చాలని అన్నారు. మీ ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పినట్టే రుజువు చేస్తున్నానని చెప్పారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో జరిగిన మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

**చరిత్ర మరిచిపోలేని గొప్ప వ్యక్తి పూలే :** చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం ఆయన. 198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన సూర్తి. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరేకంగా పోరాడారు. రైతుల కష్టాలు తీర్చేందుకు క ృషి చేశారు. అంబేద్కర్ సైతం ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడిచారంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

**రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది ఎన్టీఆర్ :** పూలే బాటలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళా విద్యకు పెద్దపీట వేసి ఏకంగా మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. టీడీపీకి వెన్నుముక బీసీలు... బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది. తనతో సహా ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం... వారి కోసం పనిచేస్తున్నాం.

**బీసీల రక్షణ బాధ్యత టీడీపీది :** అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.

**బీసీలకు ఎంతో చేశాం... ఇంకా చేస్తాం :** నాయి బ్రాహ్మిణ్ ఫెడరేషన్, ఎంబీసీ ఫెడరేషన్, బీసీలకు కార్పోరేషన్లు, బీసీ భవన్‌లు, బీసీలకు ప్రత్యేక ప్రణాళిక, బీసీ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మత్స్యకార పిల్లల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, విదేశాల్లో చదువుకునేలా రూ.15 లక్షలు ఒక్కో విద్యార్థికి ఆర్థిక సాయం, పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కోచింగ్, అలాగే బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసింది టీడీపీ. డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతి జిల్లా నుంచి 220 మందికి కోచింగ్ అందిస్తాం. ఆదరణ-3ని తీసుకువస్తాం.

# ఇంటిపై కూలిన వృక్షం,ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు



మహానంది ఏప్రిల్ 11 పల్లె వెలుగు మహానంది మండలం అల్లినగరం గ్రామంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది.దూదేకుల బాషాకు చెందిన రేకుల ఇంటిపై వృక్షం కూలడంతో ఇల్లు ధ్వంసమైంది.నెల క్రితమే నూతనంగా ఇల్లు నిర్మించుకున్నామని,భారీ వృక్షం ఇంటిపై కూలడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఆర్వో ప్లాంటును తనిఖీ చేసిన జెసి నవ్య

గూడూరు పల్లె వెలుగు కుడా నిధులతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్లను జెసి నవ్య తనిఖీ చేశారు . రూ. 8 లక్షల వ్యయంతో పూర్తిచేసిన మునగాల, మల్లాపురం, గుడిపాడు గ్రామాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ ఆర్వో వాటర్ ప్లాంట్ వినియోగపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో తాగునీటి సమస్య తీరిందని ప్రజలు చెప్పడంతో జెసి గారు హర్షం వ్యక్తం చేశారు.

# గూడూరు సబ్ డివిజన్ విద్యుత్ వినియోగదారులకు గమనిక



గూడూరు పల్లె వెలుగు ప్రతి రెండవ శనివారం సాధారణమరమ్మతుల్లో భాగంగా 33 కె.వీ కోడుమూరు,బురందొడ్డి,పులకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఫీడర్ కు మరమ్మతులు చేపట్టనుండగా ఏప్రిల్ నెల రెండవ శనివారం(12-04-2025)ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపి వేయబడును .అదే సమయంలో పోలకల్ ,గుండ్రేవుల, కొత్తకోట,గూడూరు,కోడుమూరు ,ప్యాలకుర్తి,పులకుర్తి,లద్దగిరి,చిల్లబండ 33/11 కె.వి సబ్ స్టేషన్లలో మైంటెనెన్సు ఉంటుంది, కావున విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. పై విషయాన్ని గమనించి రైతులు ,వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నాము మరియు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరుచున్నాము. **గమనిక**:రెండవ శనివారం అన్ని అగ్రికల్చర్ ఫీడర్లకు ఉదయం 5 గంటల నుండి 3-ఫేస్ సప్లై ఇవ్వబడును.

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకీ ఉత్సవం



మహానంది, ఏప్రిల్ 11 పల్లె వెలుగు- మహానంది పుణ్యక్షేత్రం లో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు పల్లకీ సేవను శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి,అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,పల్లకిలో కొలువుదీర్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకురాలు దేవిక,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 50 శాతం వడ్డీ మినహాయింపు ఈ నెలాఖరు వరకు పెంపు

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో ఏప్రిల్ 11పల్లె వెలుగు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఇంటిపన్నులు మరియు ఖాళీ జాగా పన్నులను చెల్లిస్తే 50 శాతం వడ్డీ మినహాయింపు ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024- 2025 సంవత్సరంలో పెండింగ్ ఉన్న బకాయిలు ఏప్రిల్ 30 వ తేదీ లోపు ఒకేసారి చెల్లించిన యెడల ప్రస్తుతమున్న వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బకాయిదారులు వినియోగించుకొని తేది.30-04-2025 లోపు బకాయిలు చెల్లించి నగరాభివ ృద్ధికి తోడ్పడవలెనని కోరారు. సెలవు రోజుల్లో కూడా నగరపాలక సంస్థ నందు కౌంటర్లు పని చేస్తాయని, ప్రజలు బిల్లులు చెల్లించాలని కమిషనర్ ఆ ప్రకటనలో కోరారు.

# బనగానపల్లెలో డిమాండ్ల పరిష్కారానికై ఆర్టీసీ కార్మికుల ధర్నా




బనగానపల్లె ఏప్రిల్ 11 పల్లె వెలుగు నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తమ డిమాండ్ల పరిష్కారం కోసం బనగానపల్లి ఆర్టీసీ కార్మికులు డిపో సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం డిపో గేట్ ట్రెజరర్ దేవేందర్ రెడ్డి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలని, 1-2019 లో ఇచ్చిన జీవోను వెంటనే అమలు చేయాలని, గ్యారేజీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. ఉద్యోగుల సస్పెన్షన్ రిమూవల్ ను ఆపాలని, మహిళా ఉద్యోగ కార్మికులకు పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులకు ప్రమోషన్లు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు శ్రీనివాసులు ఓబులేసు, దేవేందర్ రెడ్డి, గఫర్, ఉద్యోగులు బాబు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం..



మంత్రాలయం , ఏప్రిల్ 11, న్యూస్) :శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు జన్మదినం సందరరేగా కరా?టక రాష్ట్రం చెన్నారాయపట్నం కు చెందిన నేషనల్ క్లాసికల్ డాన్స్ అకాడమీ ఆర్గనైజర్ స్వాతి భరద్వాజ్ ఆధ్వర్యంలో ఉంజల సేవ మండపంలో శ్రీ క ృష? లీలామ ృతం గట్టంలోని 100 మంది చిన్నారులతో శుక్రవారం భరతనాట్యం నిర్వహించారు. అనంతరం పీఠాధిపతులు వారికి శేష వస్త్రము ఫల మంత్రాక్షితలు రాఘవేంద్ర స్వామి మెమెంటో ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ద్వారపాలక అనంతస్వామి ప్రిన్సిపల్ వాది రాజా చారి మఠం అధికారులు పాల్గొన్నారు.

# ఆగిరిపల్లిలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



**ఏలూరు చీఫ్ బ్యూరో , ఏప్రిల్, 11: పల్లె వెలుగు** నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో పలు కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కు రాష్ట్రమంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. శు క్రవారం ఉదయం 10.40 ని. లకు హెలికాప్టర్ ద్వారా అగిరిపల్లి చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి రాష్ట్ర గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, , రాష్ట్ర బి. సి. సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవిత, నూజివీడు బ్రాండ్ ఐన మామిడిపండ్ల బుకే లు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, శాసనసభ్యులు బడేటి రాధాక ృష?య్య (చంటి), పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, సొంగా రోషన్ కుమార్, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఏలూరు రేంజి ఐజి జి.వి.జి. కిషోర్ కుమార్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ రాజ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారావు, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి రామక ృష?,పీతల సుజాత, ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ప్రభ ృతులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.



# రుద్రవరం ఆదర్శ పాఠశాల లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...




**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 11 పల్లె వెలుగు** స్థానిక రుద్రవరం ఆదర్శ పాఠశాల యందు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పీ. డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అయిన జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు...

**ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు** మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు క ృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ చేసాడు ఈ సంఘంలో అన్ని మతాలు కులాలు (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అని వారన్నారు అతను, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని వారు అభిప్రాయపడ్డారు,అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని పూలే బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి మహిళల ఎదుగుదలకు క ృషి చేశారని వారు తెలియజేశారు, అతను వితంతువుల కోసం ఒక గ ృహాన్ని కూడా స్థాపించాడని భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే అని వారు అభిప్రాయపడ్డారు, వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం వీరు చేసిన క ృషి వెలకట్టలేనిదని విద్యార్థినీ విద్యార్థుల,యువతి యువకులు వీరి ఆశయ అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో ,ఉపాధ్యాయ బ ృందం,వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కిరణ్ కుమార్,ఎస్తేర్ జోసి ,సతీష్, వసుంధరా, జ్యోత్స్న,సుధాకర్,ఖలీల్,రఫీ,రాజ్ నారాయణ, శిరీష బాయి, చవాన్, మధు, ఐజాక్ ,అను రాధ, విజయ లక్ష్మి, లలిత,హరి,జ్యోతీ ప్రియ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# ఫైనల్ లెవెల్ ఐ ఎన్ టి ఎస్ ఓ రిజల్ట్స్ లోసత్తా చాటిన నంద్యాల బ్రాంచ్ 3 శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు.

**నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 11 పల్లె వెలుగు** నంద్యాల ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల మూడో బ్రాంచ్ నందు చదువుతున్న మా విద్యార్థులు .2024-2025 సంవత్సరం పైన లెవెల్ ఐఎన్టీఎస్ఓ రిజల్ట్స్ లో క్యాష్ అవార్డ్, మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించడం జరిగినది. మొదటి బహుమతిగా ఇద్దరు విద్యార్థులు ఎస్ ఎండి షాహజూర్( ఐదవ తరగతి ), లక్ష్మీ ప్రసన్న ( తొమ్మిదవ తరగతి ) ట్యాబ్స్ బహుమతిగా ఇవ్వడం జరిగినది . రెండవ మరియు మూడవ బహుమతిలో నలుగురు విద్యార్థులు, నాలుగవ ఐదవ బహుమతిలో 8 మంది విద్యార్థులు. కన్సోలేషన్ బహుమతిలో 44 మంది విద్యార్థులు, గోల్డ్ మెడల్ బహుమతిలో 24 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ లో 68 మంది విద్యార్థులు, స్పెషల్ బహుమతిగా ఎనిమిది మంది




విద్యార్థులు విజయం సాధించారు. మొత్తం 158 ( ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు )మంది విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ ఫైనల్ లెవెల్ లో బహుమతులు సాధించడం జరిగినదని సగర్వంగా చెప్పగలుగుతున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ చైతన్య విద్యా సంస్థని,శ్రీ చైతన్య స్కూల్ పాఠశాలల ఏజీఎం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమము ముఖ్యఅతిథిగా ఏజీఎం సురేష్ పాల్గొని గెలుపొందిన మా విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థిలో మేధాశక్తి ఉంటుందని, ఇలాంటి ప్రతిభా పరీక్షలలో మీరు పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్ , ఆర్ ఐ కోటయ్య చౌదరి , %శ్రీ%ప్రిన్సిపాల్ మౌలా బిబి మేడం , హై స్కూల్ కోఆర్డినేటర్ గోవింద్ , అకాడమిక్ డీన్ షాలు, ఏవో రాఘవేంద్ర , ప్రైమరీ ఇన్చార్జులు భువనేశ్వరి మరియు లక్ష్మి మేడం , ఐ ఎన్ టి ఎస్ ఓ ఇంచార్జి శిరీష మేడం ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్ పథకం పై అధికారులతో సమావేశం.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 11 పల్లె వెలుగు** సూర్య ఘర్ పథకం పథకంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారంమండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, విద్యుత్ ఏఈ అనిల్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శులకు సూర్య ఘర్ పథకం పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఎస్సీ ఎస్టీలకు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవచ్చని వెనుకబడిన తరగతులకు 30% శాతం సబ్సిడీస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోలార్ పథకం కావలసినవారు విద్యుత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగరాజు, విద్యుత్ సబ్ ఇంజనీర్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు ఇంజనీర్ అసిస్టెంట్ , విద్యుత్ సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సుగాలితాండ సమస్యల పరిష్కారానికి కృషి

## బీజేపీ మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా



**ఆత్మకూరు ఏప్రిల్11 పల్లె వెలుగు** సుగాలితాండ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు క ృషి చేస్తామని బిజెపి మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా అన్నారు. ఆత్మకూరు మండలం సుగాలితాండలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా స్వఛ్ భారత్ నిర్వహించిన అనంతరం రచ్చబండ కార్యక్రమంలో మోమిన్ షబానా మాట్లాడుతూ పేదల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. శ్రీశైలం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

# అఖిల భారత కిసాన్ సభ 30 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.



**కడప పల్లె వెలుగు ప్రతినిధిఏప్రిల్11** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో ... కడప నగరంలోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి హాలు లో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ %ూ × ఖ ూ% జాతీయ మహాసభలు ఈనెల 15 16 17 తేదీల యందు తమిళనాడులోని నాగపట్నం లో జరుగుతున్నవి. మహాసభలలో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి రాబోవు మూడు సంవత్సరాలకు ఉద్యమ రూపకల్పన చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగం సంవత్సరం కాలం పాటు ఢిల్లీ సరిహద్దుల్లో చేసిన పోరాటాలకు అఖిల భారత కిసాన్ సభ సంపూర? మద్దతు ప్రకటించి క్రియాశీలకంగా పాల్గొన్నది. ఆ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైంది. దొడ్డిదారిని తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకుని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, దానికి చట్టబద్ధం చేస్తామని తుంగలో తొక్కింది అదే సందర్భంగా తిరిగి ఆ చట్టాలను దొడ్డి దారిన తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయడంతో పాటు ఎప్పటినుంచో మార్కెట్ విధానాన్ని అమలు చేస్తున్న రాష్ట్రాల మీద నూతనంగా మార్కెట్ చట్టాన్ని తెచ్చి రైతాంగానికి నడ్డి విరిచే విధంగా మార్కెట్ చట్టాన్ని తీసుకువచ్చింది. అఖిల భారత కిసాన్ సభ దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ రైతాంగానికి మేలు చేసే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, రైతుల రుణాలన్నింటినీ పూర్తిగా మాఫీ చేయాలని, అఖిల భారత కిసాన్ సభ డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇస్తామన్న, పెట్టుబడి సాయం 20 వేల రూపాయలను ఇప్పటివరకు ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లింపులు చేయాలని తద్వారా రైతాంగాని ఆత్మహత్యల పాలు కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టక్కోలి మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఈ బాలచంద్రయ్య, కట్టా యానాదయ్య, జిల్లా సహాయ కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఎల్ విజయభాస్కర్ రెడ్డి, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు. అభివందనములతోఎం విసుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి.

# నవజీవన్ బదిరుల పాఠశాలకు క్రీడా పరికరాల పంపిణీ



**నంద్యాల బ్యూరో . ఏప్రిల్ 11 పల్లె వెలుగు :**నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం నిర్వహణలో శుక్రవారం స్థానిక అయ్యలూరు మెట్ట దగ్గర ఉన్న నవజీవన్ బదిరుల పాఠశాలకు విశ్రాంత లెక్చరర్ జనార్ధన రెడ్డి సౌజన్యంతో క్రీడా పరికరాలు పంపిణీ చేయడం జరిగింది.నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, డాక్టర్ రవికాంత్ రెడ్డి, జనార్ధన రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని బదిర బాలలకు వివిధ ఆట వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలకు వివిధ సేవా కార్యక్రమాలను, సహాయ సహకారాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. డాక్టర్ కల్పన మాట్లాడుతూ నంద్యాల మహిళా విభాగం ద్వారా ఈ పాఠశాలకు తమ వంతు సేవలు అందజేస్తామన్నారు.ఈ సందర్భంగా బదిర బాలికల న ృత్య ప్రదర్శన ఆహుతులను అలరింప చేసింది.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవి క ృష?, డాక్టర్ కల్పన, డాక్టర్ రవికాంత్ రెడ్డి, దాత జనార్ధన రెడ్డిలతో పాటు నవజీవన్ పాఠశాల నిర్వాహకు సిస్టర్ జ్యోతి, ప్రిన్సిపల్ పద్మావతి, ఏవో భాస్కర్, కోఆర్డినేటర్ రాజశేఖర్, పాఠశాల సిబ్బంది, బాలబాలికలు పాల్గొన్నారు.

# సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ.

## మండల వ్యవసాయ అధికారి




**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 11:** మండల కేంద్రమైన అమరాపురం వ్యవసాయ కార్యాలయం వద్ద శుక్రవారం అమరాపురం మండలం తమ్ముడేపల్లి, హాలుకూరు గ్రామాలకు చెందిన రైతులకు రాయితీతో పిచికారి చేసే స్ప్రేయర్ లను పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో గతంలో అర్హత గల రైతులు రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఇప్పుడు ప్రభుత్వం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు వచ్చాయని వారికి అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, తెలుగుదేశం నాయకులు పరమేశ్వరప్ప, హనుమంతరాయప్ప, ఏఈఓ అమర్నాథ్ రెడ్డి, రైతు సేవ కేంద్రం అధికారులు మహాలక్ష్మి, రంగనాథ్, రమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ వైస్ చైర్మన్ కు మెమో రండం అందజేత



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు) ఏప్రిల్ 11 :** కుప్పం టి ఎస్ ఆర్ టి సి డిపోకు చెందిన ఉద్యోగులు రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం ను కలిసి శుక్రవారం రాష్ట్ర ఎన్ ఎం యు ఏ నాయకత్వం తయారు చేసిన మెమోరాండమ్ ను చిత్తూరు జిల్లా రీజినల్ ఎన్ ఎం యు ఏ అధ్యక్షులు వేలు, జిల్లా ప్రెసిడెంట్ కె ఎస్ వాసు, జిల్లా కార్యదర్శి జే వి భాస్కర్, సంయుక్త కార్యదర్శి ఏవై రెడ్డి, ఒకమ్మా ఆర్టీసీ డిపో ఎన్ఎంయుఏ అధ్యక్షులు ఎస్ఎం స్వామి, డిపో కార్యదర్శి ఇ.జైపాల్, సంయుక్త కార్యదర్శి జి మునియప్ప, ఎస్పీ నవీన్, టీవీ కుమార్ లు వినతి పత్రం అందజేశారు.

# మహానంది మండలంలో 65 ఎకరాల్లో అరటి పంట నష్టం



**మహానంది ఏప్రిల్ 11 పల్లె వెలుగు:-** మహానంది మండలంలో గత రెండు రోజుల నుంచి కురిసిన అకాల వర్షాలు,భారీ ఈదుల గాలులకు మండల పరిధిలో 65 ఎకరాల్లో అరటి తోటలు నేల వాలినట్లు ప్రాథమికంగా గుర్తించామని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తెలిపారు.శుక్రవారం మహానంది,తిమ్మాపురం గ్రామాల్లో పడిపోయిన అరటి తోటలను ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ తో కలిసి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ అరటి పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నట్లు తెలిపారు.



# ముందుగా వెళుతున్న కారును బైక్ ఢీకొని ఇద్దరి యువకులకు గాయాలు.

**పల్లె వెలుగు గడివేముల** గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామానికి చెందిన యువకులు ఒక వివాహ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణంలో వస్తున్న సమయంలో ఓర్వకల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపంలో గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామానికి చెందిన పోతురాజు మధు, మరియు పోతురాజు శ్రీనివాసులు శుక్రవారం రోజున నన్నూరు గ్రామానికి వివాహానికి రావటం జరిగింది తిరిగి బయలుదేరి వెళుతుండగా మార్గమధ్యలో ఓర్వకల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ముందుగా వెళుతున్న కారును ఢీకొని ఢీకొన్న ద్విచక్ర వాహనం, ఈ ప్రమాదంలో పోతరాజు మధుకి కాలు విరిగిపోవడం జరిగింది, ఇది కమ్యూనిస్టుల స్థానికులు 108 ద్వారా కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలింపు అనంతరం స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు..



# మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో బిజెపిలో 10 కుటుంబాలు చేరిక





**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఏప్రిల్ 11:** మడకశిర నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండల కేంద్రంలోని బిజెపి నాయకుడు జిబి సుధాకర్ నివాసం నందు బిజెపి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు శేఖర్ స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భాగంగా అమరాపురం మండల అధ్యక్షుడు హెచ్ వి మంజునాథ్ ఆధ్వర్యంలో అమరాపురం మండలానికి చెందిన దాదాపుగా 10 కుటుంబాలు దొడ్డా రెడ్డి, చంద్రప్ప, వీరకేతప్ప, లింగేష్, గోపీనాథ్ తదితర కుటుంబాలు భారతీయ జనతా పార్టీ లోనికి చేరడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ అధ్యక్షులు శేఖర్ స్వామి మరియు స్థానిక బిజెపి నాయకుడు జీవీ సుధాకర్ నేత ృత్వంలో పార్టీ అభివ ృద్ధికి కట్టుబడి క ృషి చేస్తామని వారు సూచించినట్లు తెలిపారు. అలానే కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుస్తామని జిల్లా అధ్యక్షుడు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బొడబాగ్ని అమర్నాథ్, గుడిబండ బిజెపి మండలాల అధ్యక్షులు ఉమేష్, మడకశిర రూరల్ అధ్యక్షుడు రాందాస్ స్వామి, రొల్ల అధ్యక్షుడు బద్రీనాథ్, ఆగలి రమేష్ మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న ఆదోని పట్టణానికి చెందిన బూదూరు శ్రీనివాస్.

**మంత్రాలయం పల్లె వెలుగు ప్రతినిధి :** కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన బూదూరు శ్రీనివాస్ ఈరోజు చిత్తూరు నగరంలో విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చిత్తూర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి మరియు ఉగాది పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేసిన సామాజిక సేవాకర్తలను గుర్తించి కరా?టక రాష్ట్రం బెంగళూరు నగరానికి చెందిన సోమల రాజు ఫౌండేషన్ అధినేత శివరాజు పిహెచ్డి వారు ఆంధ్ర,తెలంగాణ, కరా?టక,మహారాష్ట్ర, కేరళ వివిధ రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అలాగే ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శిగా ( కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా) జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలను తిరుగుతూ ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గత ఏడు సంవత్సరాలుగా పర్యటించడం జరిగినందువల్ల ఈ యొక్క అత్యుత్తమ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుతో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శి బూదూరు




శ్రీనివాసులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం



**వేలాదిగా హాజరైన భక్తులు**

**భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ**

**ఒంటిమిట్ట ప్రతినిధి పల్లె వెలుగు ప్రిల్ 11** ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి బ్రహ్మోత్సవాల సందరరేగా శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిగా హాజరైన భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తన్మయత్వంతో తిలకించారు.రాములవారి కల్యాణానికి సంబంధించి సీతమ్మవారి కోరికను శాస్త్రరీత్యా తెలిపే కాంతకోరిక కార్యక్రమాన్ని 6 గంటలకు వేదిక మీద అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం ప్రారంభమైంది. ముందుగా భగవత్ విజ్ఞాపనం, సభ అనుజ్ఞ, లోకకల్యాణం కోసం సంకల్పం చేయించారు. కల్యాణంలోని పదార్థాలన్నీ భగవంతుని మయం చేసేందుకు పుణ్యాహవచనం నిర్వహించారు. ఆ తరువాత రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, వరప్రేశనం(కన్యావరణం), మధుపర్కార్చనం చేశారు. మహాసంకల్పం అనంతరం కన్యాదానం చేసి సీతారామచంద్రుల ప్రవరలను చదివారు. రాములవారి వంశస్వరూపాన్ని స్తుతించారు. అగ్నిప్రతిష్టాపన తరువాత సీతా రాముల తల మీద జీలకర్ర, బెల్లం ఉంచి శాస్త్రోకంగా కల్యాణ వేడుక నిర్వహించారు. తరువాత మంగళాష్టకం, చూరి?క పఠించి, మాంగళ్యసూత్ర పూజ, మంగళసూత్రధారణ, అక్షతారోపణం చేపట్టారు. స్వామి నివేదన, వేదస్వస్తి, మహదాశీర్వచనంతో కల్యాణఘట్టం పూర్తయింది. అనంతరంవైభవంగా శ్రీ సీతారాముల ఉత్సవర్ల శోభాయాత్ర స్వామివారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర ఆలయం నుండి కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ శోభాయాత్ర వేడుకగా సాగింది. శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్‌లో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ చేశారు కల్యాణవేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తులందరికి శ్రీవారి సేవకులు తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం, ముత్యంతో కూడిన తలంబ్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జే. శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయితాననె భయంతో విద్యార్థి ఆత్మహత్య



**నంద్యాల పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 11** ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సరం ఫలితాలు శనివారం విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు శుక్రవారం ప్రకటించారు. ఫలితాల ప్రకటన వెలువడిన వెంటనే ఎక్కడ పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న అనుమానంతో ఓ విద్యార్థి ఉరి వేసుకుని మ ృతి చెందిన సంఘటన నంద్యాల జిల్లాలో చోటు చేసుకుంది. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల పరిధిలోని అయ్యవారి కోడూరు కు చెందినబిజ్జం సుదీశ్వర రెడ్డి (18) ఉరి వేసుకుని మ ృతి చెందిన సంఘటన జరిగినట్లు మండల ఎస్సై జగన్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరము పరీక్షలు ఇటీవలనే పూర్తి చేశాడు. నేడు ఫలితాలు వస్తాయని తేలియటంతో ఎక్కడ ఫెయిల్ అవుతాను అన్నా అనుమానంతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## 15, 16, 17 న సచివాలయ సిబ్బందితో సమావేశం:: తాహాశీల్దార్



**శిరివెళ్ల :** జాతీయ విపత్తుల విపత్కర సంఘటనలు జరిగినపుడు ప్రజల పట్ల ఏ విధంగా వ్యవహరించాలి సంబంధిత అధికారులకు బాధ్యతయుతంగా ఎలా విధులు నిర్వహించాలన్న నైపుణ్యం పై ఏప్రిల్ 15, 16,17 మూడు రోజులపాటు సచివాలయ సిబ్బందితో సమావేశం ఉంటుందని తాసిల్దార్ పుష్ప కుమారి పేర్కొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆమె శుక్రవారం వీఆర్వోలతో సమావేశం అయ్యారు. ప్రక ృతి విపత్తులు, వరదలు, అగ్ని ప్రమాదాలు, ఆపదలో ఉన్న సమయాల్లో బాధితులకు ఏ విధంగా సహాయ సహకారాలు అందజేయాలనీ జిల్లా కేంద్రంలో తీసుకున్నటువంటి సమాచారాన్ని వివరించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని తాసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్,విఆర్వోలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి

**పల్లె వెలుగు /జహీరాబాద్:** ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే గారి జన్మదిన సందరరేగా స్థానిక ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలా మాలలు వేసి నివాళులు అర్పించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు గారు , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు... ఈ సంధర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, సామాజిక సంఘ సంస్కర్త,సమాజంలోని అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం మరియు విద్య కోసం జీవితాంతం క ృషి చేసిన సంఘసేవకుడైన మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్బంగా వారి సేవలను స్మరిస్తూ.... వారికి నా ఘన నివాళులు తెలిపారు ... ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, జాగ ృతి అధ్యక్షురాలు అనుషమ్మ ,యువ నాయకులు మిథున్ రాజ్,మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, వార్డ్ అధ్యక్షులు దత్తాత్రేయ ,అలి,వెంకట్,విశ్వేశ్వర్, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు రాకేష్,నాయకులు తులసి దాస్ గుప్తా, రాజ రమేష్



, జగదీశ్వర్ ,ఆనందం,ప్రవీణ్ పాటిల్,ఎజాస్ బాబా,గణేష్ ,నర్సింహ రెడ్డి,దీపక్ ,లక్ష్మీకాంత్ ,మోహన్ తదితరులు పాల్గొన్నారు....

## మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతిని



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక మరియు సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు శిల్పా ఎస్టేట్ లోని పార్టీ కార్యాలయంలో మహానేత, సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించబడింది. పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ మౌన ప్రార్థనతో ప్రారంభించారు. అనంతరం నాయకులు ప్రసంగిస్తూ మహనీయుడి జీవితాన్ని యువతకు స్ఫూర్తిగా నిలిపారు. జ్యోతిరావు పూలే భారత దేశ చరిత్రలో సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ నాయకుడు. బలహీన వర్గాల గొంతుకగా నిలిచిన పూలే "సత్యశోధక్ సమాజం" అనే ఉద్యమ సంస్థను స్థాపించి సమానత్వం కోసం ఉద్యమించారు. కుల, మత, జాతి అనే భేదాలను తుంచేస్తూ సమాజాన్ని మేల్కొల్పే యోధుడిగా పూలే జీవితం మానవతావాదానికి నిదర్శనంగా నిలుస్తుంది. అంతేకాకుండా, ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు మార్గం వేశారు. ఇది అప్పటికి ఒక విప్లవాత్మక సంఘటనగా నిలిచింది. ఆయన పేదల పిల్లలకు విద్య అందించేందుకు అనేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారు. బంధించిన పిల్లలు, అనాథలు, దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన క ృషి అనంతమైనది. పూలే ఆలోచనలతో ప్రేరణ పొంది యువత, పార్టీ కార్యకర్తలు మరింత చైతన్యంతో ముందుకు సాగాలనే సంకల్పంతో ఈ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధికారప్రతినిధి కె.గడ్డం లక్ష్మీనారాయణ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు కాసిం బేగ్,పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పరకోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు మాల కోరిశెట్టి విశ్వనాథ్,గడ్డం అంజి,కరే రాము,పట్టణ సహాయ కార్యదర్శి అల్తాఫ్,సోమేష్,చంద్రశేఖర్,కౌన్సిలర్ సుధాకర్,శ్రీనివాస్ రెడ్డి, మామయ్య, సయ్యద్ చాంద్, నరసింహులు, ప్రభాకర్, వడ్డే వీరేష్, ఆర్ఎస్ భాష, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషనపక్షం సంబురాలు



వెల్దండ మండల కేంద్రంలోనీ అంగన్వాడీ కేంద్రంలో గరిణీ స్త్రీల నుండి 2 సంవత్సరాల వరకు పిల్లల వరకు మంచి ఆహారం తో పాటు అదనపు పోషకాలు ఉన్న చాలా రకాలయిన చిరు ధాన్యాలు తీసుకోవడం వల్ల గరిణీ స్త్రీల నుండి పిల్లలు వరకు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగింది దీని ముఖ్య ఉద్దేశం పిల్లలలో అతి తీవ్రత లోప పోషణను గుర్తించి నివారించడం గరిణీ స్త్రీలకు మంచి ఆహారం తీసుకోవడం మోటివేషన్ చేయడం జరుగుతుంది దీని ముఖ్య ఉద్దేశం రక్తహీనత లోపాన్ని నివారించడం జరుగుతుంది పి ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 8 నుండి 22 వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పోసిన పక్షం సంబరాలు జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో %×జణూ% సూపర్వైజర్ శ్రీమతి వెల్దండ %ూచీవీ% జహంగీర్ బి అంగన్వాడీ టీచర్లు మాసమ్మ, మెర్లిన్, మల్లమ్మ, అలివేలు, శివలీల అంతేకాకుండా ఆశా కార్యకర్తలు యాదమ్మ, బాలమణి మరియు అంగన్వాడి ఆయాలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఘనంగా మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి



ఈరోజు వెల్దండ మండల కేంద్రంలో శ్రీశైలం హైదరాబాద్ రహదారి మెయిన్ రోడ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ యువజన సంఘం మరియు ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలో భాగంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఈదులపల్లి అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు శిరుసనగండ్ల శేఖర్ ముదిరాజు సంఘం అధ్యక్షులు బాదేపల్లి మల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ వెల్దండ టౌన్ ప్రసిడెంట్ బస్నమోని శ్రీనివాసులు తాలుక కిసాన్ సెల్ అధ్యక్షులు మల్లెపల్లి పర్వత రెడ్డి గారు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మైనారిటీ అధ్యక్షులు హమీద్ అదే విధంగా టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ మాజీ ఎంపీపీ జయప్రకాష్ నాగర్కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య కిష్టాలు, మారేపల్లి శ్రీను, పుట్ట శివ, బిట్టి గోపాల్, వెంకటేష్, కొప్పు నరసింహ, బాదేపల్లి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షు డు మట్ట భరత్ గౌడ్, బిట్టి సైదులు, జంగిలి రవికుమార్ , ఈదులపల్లి శ్రీనివాసులు, బాస్నమోని లింగం, మాదుగుల రమేష్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం...

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



వెల్దండ మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమ్ముల తిరుపతి రెడ్డి కుమారుడు ఆల్వాల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి పార్థివ దేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించరు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎం.డి అలీమ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రమేష్, ప్రవీణ్, క ృష?,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి

**సామాజిక ఉద్యమ వీరుడు. బహుజన ఉద్యమకారుడు.**

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చీకటి బ్రతుకులకు క్రాంతి రేఖలు వెలిగించిన మహనీయుడు**

**మహాత్మ జ్యోతిబా పూలే జయంతి శుభాకాంక్షలు**

**వీరమల్ల రామన్న. ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్**



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 11(పల్లె వెలుగు** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఆయన మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త, రచయిత, ఆలోచనాపరుడు మరియు సామాజిక సంస్కర్త. భారతదేశంలో, సామాజిక మార్పును పెంపొందించడంలో ఆయన చేసిన క ృషి మరియు సహకారాన్ని గౌరవించడానికి ప్రతి సంవత్సరం జ్యోతిబా పూలే జయంతిని జరుపుకుంటామని . ఈ సందరరేగా ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్ వీరమల్ల రామన్న తెలిపారు ఈ రోజున దేశ పౌరులు బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సామాజిక సంస్కర్త గురించి బాగా అర్థం చేసుకోవాలి. జ్యోతిబా, ఆయన సాధారణంగా పిలువబడేవారు, మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్య కోసం క ృషి చేశారు. మహిళలు తరగతులకు హాజరు కావడానికి వీలు కల్పించిన మొదటి వ్యక్తులు వీరు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి నాడు, మనమందరం ఆయన సమాజానికి చేసిన క ృషిని గుర్తుంచుకుని జరుపుకోవాలి. సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు మరియు చేసిన త్యాగాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి.

**జ్యోతిరావు పూలే ఎవరు?** జ్యోతిరావు గోవిందరావు పూలే ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. మొదట్లో "గోర్హయ్" కుటుంబంగా పిలువబడే జ్యోతిరావు కుటుంబం "మాలి" కులానికి చెందినది. బ్రాహ్మణులు మాలిలను తక్కువ కులస్థులుగా చూడటం వల్ల వారిని సామాజికంగా దూరంగా ఉంచారు. జ్యోతిరావు తండ్రి మరియు మామలు పూల వ్యాపారులు కాబట్టి ఆ కుటుంబానికి "పూలే" అనే పేరు పెట్టారు. జ్యోతిరావు తల్లి మరణించినప్పుడు కేవలం తొమ్మిది నెలల వయస్సు. జ్యోతిరావు ప్రతిభావంతుడైన వ్యక్తి కానీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిన్న వయసులోనే చదువు మానేయాల్సి వచ్చింది. అతను తన తండ్రితో కలిసి కుటుంబ పొలంలో పనిచేయడం ప్రారంభించాడు. ఆ యువ మేధావి నైపుణ్యం పొరుగువారిని ఆకట్టుకుంది, అతను తన తండ్రిని పాఠశాలలో చేర్పించమని ఒప్పించాడు. మహాత్మా జ్యోతిరావు పూలే 1841లో పూనాలోని స్కాటిష్ మిషన్ హై స్కూల్‌లో చదివి 1847లో పట్టభద్రుడయ్యాడు. అక్కడ అతను కలిసిన బ్రాహ్మణుడు సదాశివ్ బల్లాల్ గోవాండేతో జీవితాంతం సన్నిహిత స్నేహితులయ్యారు. జ్యోతిరావు పదమూడు సంవత్సరాల వయసులో సావిత్రిబాయిని వివాహం చేసుకున్నాడు. జ్యోతిరావు "జ్యోతిబా" గోవిందరావు పూలే పంతొమ్మిదవ శతాబ్దంలో భారతదేశంలో ప్రసిద్ధ సామాజిక సంస్కర్త మరియు ఆలోచనాపరుడు. భారతదేశంలో విస్త ృతంగా వ్యాపించిన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆయన బ్రాహ్మణుల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి రైతులు మరియు నిమ్న కులాల ఇతర సభ్యుల హక్కుల కోసం పోరాడారు. బొంబాయికి చెందిన వ్యక్తిగత సంస్కర్త విఠల్‌రావు క ృష?జీ వందేకర్ నుండి ఫూలేకు "మహాత్మా" అనే గౌరవ బిరుదు లభించింది. భారతదేశంలో తన జీవితాంతం, మహాత్మా జ్యోతిబా పూలే మహిళల విద్య మరియు హక్కుల కోసం పోరాడిన మహనీయులు జ్యోతిబాపూలే అని కొనియాడారు

## ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి

**మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 11** ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలోని సంజీవయ్య నగర్ ప్రాథమిక స్కూల్ ఆవరణం నందు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసన్న ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే మహారాష్ట్రకు చెందిన ప్రసిద్ధ భారతీయ సంఘ సంస్కర్త, కార్యకర్త మరియు రచయిత. ఏప్రిల్ 11, 1827న పూణేలో జన్మించిన అతను తోటమాలి వర్గమైన మాలి కులానికి చెందినవాడు. అతని పని విద్య, సామాజిక న్యాయం మరియు సమానత్వాన్ని ప్రోత్సహించడంపై ద ృష్టి సారించింది.మహిళల విద్య,పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకత్వం వహించారు, 1848లో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. అట్టడుగు వర్గాలకు సమాన హక్కులు మరియు అవకాశాల కోసం వాదిస్తూ కుల వ్యవస్థను సవాలు చేశాడు. సామాజిక సమానత్వం, న్యాయం మరియు మానవ గౌరవాన్ని ప్రోత్సహించడానికి 1873లో పూలే ఈ సంస్థను స్థాపించారు. పూలే యొక్క పని భారతీయ సమాజంపై తీవ్ర ప్రభావాన్ని ఇస్తూ అంబేద్కర్ వంటి భావితరాల సంఘ సంస్కర్తలకు స్ఫూర్తినిచ్చింది. అంబేద్కర్ విద్యా సామాజిక అస అసమాన తల పైన ఆయన చూపిన ప్రాధాన్యత సమకాలీన సామాజిక ఉద్యమాలను ప్రభావితం చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక సంఘం నాయకులు రామచంద్ర, బీసీ బతకన్నా, బీసీ నరసింహులు, ఐ ఎఫ్ టి యు నాయకులు అనీఫ్, ఏసేపు, జయన్న, ప్రాథమిక స్కూల్ హెచ్ఎం వీరన్న తదితరాలు పాల్గొన్నారు.



# దేశానికి అక్షర జ్ఞానాన్ని అందించి సమత మమతల్ని పంచిన మహాత్ముడు



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 11( పల్లె వెలుగు) ఏటూరు నాగారంలి మండలంలోని మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూర్య సీతక్క ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకల సందరరేగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు. బ్రెడ్స్ పంపిణీ చేశారు ఈ సందరరేగా ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇర్సవడ్ల వెంకన్న. ఎండి అయుబ్. గుడ్ల దేవేందర్. లు మాట్లాడుతూ భారత సామాజిక విప్లవకారుడు కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీరాశాలి. సంఘసంస్కర్తగా రచయితగా అనగారిన వర్గాల విద్యాభివ ృద్ధి కోసం, స్త్రీ విద్యావ్యాప్తి కోసం 58 పాఠశాలలు స్థాపించి అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అందరూ మంచిగా బతకాలని ఈ దేశ దళిత బహుజనులకు చదువు చెప్పి అక్షరాలు నేర్పించి "మహాత్మా" అనే బిరుదు పొందిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు.

కష్టాలకు అవమానాలకు భయపడకుండా 1873 "సత్యశోధక సమాజాన్ని" స్థాపించి బడుగు బలహీన వర్గాల మహిళా అభ్యున్నతి కోసం తన జీవితాంతం పాటుపడ్డారు. ఈ దేశానికి అక్షర జ్ఞానాన్ని అందించి సమత మమతల్ని పంచిన మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే గారు అన్నారు. ఆయన 198 వ జయంతి సందరరేగా యావత్ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ప్రెసిడెంట్ జయరామ్ రెడ్డి ,కన్నాయిగూడెం మండల ప్రెసిడెంట్ అఫ్సర్ పాషా, వెంకటాపురం మండల ప్రెసిడెంట్ హుస్సేన్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మాజీ %ఓజ్ౕ‌ఀ% నామ కరం చందు గాంధీ, %=ూా%రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, మండల ఇంచార్జ్ పూజారి సురేందర్, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్ ఎండి ఖలీల్ ఖాన్, ముక్కెర లాలయ్య, వావిలాల ఎల్లయ్య, గంపల శివ. కట్కూరి రాధిక, గికురు భాగ్య, గడ్డల నవీన్, మురుకుంట్ల నరేందర్, నాలుగు మండలాల సీనియర్ నాయకులు, నాలుగు మండలాల యువజన నాయకులు,నాలుగు మండల గ్రామ అధ్యక్షులు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా పేదలకు సేవ





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 11 . పల్లె వెలుగు ):కుల మతాలకు అతీతంగా పేదలకు సేవ చేయడమే భాను సంస్థ లక్ష్యం అని లయన్ దనాల రవికాంత్ బాబు అన్నారు.భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో 152 సేవ కార్యక్రమం 40 రోజులు ఉపవాస దీక్ష లో ఉంటున్న క్రైస్తవ సహోదరిలకు ప్రేమ విందు షాలేమ్ చర్చి గాంధీనగర్ లో నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాత దేవర గుట్టు మాబు బాష వారికీ నా హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న పాస్టర్ షాలేమ్ రాజ్ , సంఘ విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



కేసముద్రం, ఏప్రిల్ 11పల్లె వెలుగు ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి కేసముద్రం మండల నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం శుక్రవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు దిశానిర్దేశం చేసి, రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందరరేగా రజతోత్సవ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్ గౌడ్, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న, యువజన నాయకులు సాయి క ృష?, భారాస మండల పార్టీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంకెంతకాలం డిఏలు, పిఆర్సి కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల ఎదురుచూపులు








## టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల నిరసనలు

కేసముద్రం, ఏప్రిల్ 11 పల్లె వెలుగు పెరుగుతున్న ధరలకు అనుగుణంగానే డిఏలు, ఐదేళ్ల కు ఒకసారి పిఆర్సి ఇవ్వాలని పోరాడి తెచ్చుకున్న హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని, ఇంకెంతకాలం ఉపాధ్యాయులు ఎదురుచూడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫోరం మండల అధ్యక్షుడు గుండు సురేందర్ పభుత్వాన్ని ప్రశ్నించారు. ఏ సమయానికి ఏది ఇవ్వాలో అది ఇవ్వకుండా ఉద్యోగ ఉపాధ్యాయులను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో భాగమేనని వీరికి సకాలంలో రావాల్సినవి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల వ్యవహరించిన తీరు దారుణమని, గత ప్రభుత్వం కంటే ఈ ప్రజా ప్రభుత్వం కొంత మెరుగని అనిపించినా ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. పెండింగ్ బిల్లులను, జిపిఎఫ్ సొమ్ముని అడిగిన వెంటనే చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలై 2023 నుండి అమలు కావలసిన పిఆర్సినీ ఇప్పటికైనా ఇవ్వడానికి ప్రభుత్వం చేస్తున్న కనీస ప్రయత్నాలు కూడా ఏమీ లేవని, ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఉద్యోగులను ఒకింత విస్మయానికి గురి చేస్తుందన్నారు. బాధ్యత ప్రకారం ఇవ్వాల్సిన సొమ్ముకి డబ్బులు రావు కానీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఉచిత హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వాలు పరుగులు తీస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపై ద ృష్టి సారించాలని సాధ్యమైనంత త్వరగా పిఆర్సి అమలు చేసేలా తగిన ప్రణాళికలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహారాజు, కార్యదర్శులు వీసం నర్సయ్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, మోహనక ృష?, సీనియర్ నాయకులు కళ్లెం వీరారెడ్డి, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజు, బండారు హరిక ృష?, దండం గోపి, క ృష?, చాపర్తి స్వరూప, మంద శ్రీదేవి, రమాదేవి, నరసింహస్వామి, సురేష్, భూక్య శ్రీను, బీజాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు..



నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/11/ పల్లె వెలుగు నాగల్ గిద్ద మండలం ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలను జరుపుకుంటున్న ద ృశ్యం. మహాత్మజ్యోతిబాపూలే జయంతి వేడుకలను శుక్రవారం నాగల్ గిద్ద ఎంపీడీవో కార్యాలయంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందరరేగా మాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బలరాం ఎంపీడీవో మహేశ్వర రావు సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## నేలకొరిగిన మొక్కజొన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారి. శైలజ. ఏఈఓ సాయికుమార్



ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 11( పల్లె వెలుగు ములుగు జిల్లాలో వెంకటాపూర్( రామప్ప) మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గత సోమవారం కురిసిన వడగళ్ల వాన బీభత్సవం తో నేలకొరిగిన మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి శైలజ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం అదేవిధంగా జిల్లా కలెక్టర్ ద ృష్టికి తీసుకుపోయి తగు న్యాయం చేస్తానని ఏఈఓ నష్టపోయిన రైతుల వివరాలు సేకరిస్తామని తెలిపారు... నష్టపోయిన పంట పరిశీలన కార్యక్రమంలో భాగంగా రైతులు మేకల రవి సూత్రపు కరా?కర్ మూడేళ్ల ఓదెలు గాజుల రవి మల్యాల కొమురయ్య వాసాల భద్రయ్య గాజుల సదయ్య మల్యాల సాయిరాం మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.లి

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

## నివాళులు అర్పించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు




ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 11(పల్లె వెలుగు ) ములుగు టౌన్: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా కమిటీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల అర్పించి సమసమాజ స్థాపన కోసం వారు చేసిన క ృషిని, త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రాము, ఉపాధ్యక్షులు బుద్ధి మల్లయ్య, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ప్రధాన కార్యదర్శి షేక్ ఓమర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆశయాలను కొనసాగిద్దాం.

## 198వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన నాయకులు.





కేసముద్రం, ఏప్రిల్ 11పల్లె వెలుగు సామాజిక సంఘసంస్కర్త, సత్యశోధక్ స్థాపన ద్వారా సమాజంలోని రుగ్మతలను తొలగించడానికి క ృషి చేసిన మహాత్మా జ్యోతిరావ్ పూలే 198వ జయంతి సందరరేగా శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని పూలే విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అన్నారు.

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

## ములుగు ఎస్పి శబరిష్ ఎదుట లొంగిపోయిన 22 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు

## అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు దళ సభ్యులు లొంగిపోవాలని మావోయిస్టులకు పిలుపునిచ్చిన ములుగు ఎస్పి శబరిష్.

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 11( పల్లె వెలుగు ) ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కి చెందిన 22 మంది మావోయిస్టు సభ్యులు, ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి, ఐపీఎస్ ఎదుట లొంగిపోవడం జరిగింది.

తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ములుగు జిల్లా పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ అధికారుల సమక్షంలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం కోసం నిర్వహిస్తున్నటువంటి "పోరుకన్నా ఊరు మిన్న, మన ఊరికి తిరిగి రండి" కార్యక్రమం ద్వారా ములుగు జిల్లాలో లొంగిపోయినటువంటి మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని హింసాత్మక నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర?యించుకొని వివిధ హోదాలో పనిచేయుచున్న 22 మంది నిషేదిత సిపిఐ మావోయిస్టులు అనగా ఏ సి ఎం – 03, పార్టీ సభ్యుడు – 01, మరియు ఆర్ పి సి కమిటీకి చెందిన 18 మంది, మొత్తం 22 మంది ఈరోజు ములుగు ఎస్పీ గారి ముందు లొంగిపోవడం జరిగింది

**లొంగిపోయిన వారి వివరాలు:** ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, యకన్నగూడెం గ్రామానికి చెందిన మడవి మాస, ఏసిఏం, (పీపీసీఎం) హోదాలో బెటాలియన్ నందు పనిచేస్తున్నాడు. చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మల్లంపేట గ్రామానికి చెందిన ముచ్చకి జోగా రామ్ ఏ జోగా పామెడ్ ఏరియా కమిటీలో ఏ సీఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతనికి పార్టీ సభ్యుడు నుండి 2016 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా హోదా పొంది కోమటిపల్లి ఆర్ పి సి కి మిలిషియా చీఫ్ గా పనిచేస్తున్నాడు. ఇతను 2017 ఏప్రిల్ నెలలో బుర్కపాల్ గ్రామం వద్ద రోడ్డు పనుల రక్షణ కోసం వచ్చినటువంటి సీఆర్పీఎఫ్ పోలీస్ల పై దాడి చేసి 25 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించన ఘటనలో మరియు పామెడ్ %ూా% పరిధిలోని ధర్మారం క్యాంప్ పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నాడు. ఈ ఘటన లో మావోయిస్టు పార్టీ బెటాలియన్ కి చెందిన కట్టమ్ దేవా, ముచ్చకి వీక్రమ్, మడకం దేవా అనే ముగ్గురు మావోయిస్టులు చనిపోయినారు. చతిస్గడ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లాలోని, తుమ్మిరిగూడ గ్రామానికి చెందిన తాటి జోగా పువ్వార్తి ఎల్ ఓ ఎస్ డిప్యూటీ కమాండర్ మరియు ఏ సి ఎం హోదాలో పని చేస్తున్నాడు. ఇతను 2016 సంవత్సరంలో పార్టీలో చేరి 2020 సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యుడిగా ప్రమోషన్ పొందినాడు.ఇతను 2017 లో జరిగిన బుర్కపాల్ దాడిలో 25 మంది సి ఆర్ పి ఎఫ్ జవాన్లు మృతి చెందిన సంఘటనలో, అదేవిదంగా 2020 లో జరిగిన మిన్పా దాడిలో 17 మంది పోలీస్ సిబ్బంది మ ృతి చెందిన సంఘటనలో, 2021 టేకులగూడెం దాడి 22 మంది పోలీస్ సిబ్బంది మ ృతి చెందిన సంఘటనలో తొగ్గూడెం దాడి (2022) లో 2 డి ఆర్ జి జవాన్లు మ ృతి చెందిన సంఘటనలో, ఇతగూడెం దాడి (2022) లో 1 పోలీస్ సిబ్బంది మ ృతి చెందిన సంఘటనలో పాల్గొన్నాడు. మరియు పూణెం సుక్కు, ఇతను 2010లో మావోయిస్టు పార్టీలో చేరి పార్టీ సభ్యుడిగా పని చేయడం జరిగింది. ఆదేవిదంగా మావోయిస్టు పార్టీ యొక్క కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ అధ్యక్షుడు అయిన కోరం పాపారావు, మరియు కొత్తపల్లి రాంపూర్ సర్కార్ కమిటీ సభ్యులైన రౌతు హనుమయ్య, హనుమ మడవి, వెట్టి వెంకన్న, మాససోడి, మడకం దేవా, మడవి జోగా, బిరబోయిన నారాయణ, సోడి మాసు, దూడి జయరాం, మజ్జి విజయ్, షూరిటీ రవన్న, కొత్తకొండ మజ్జి హైమావతి, కల్లూరి శాంత, కల్లూరి తిరుపతమ్మ, మజ్జి నాగరత్న, మజ్జి తిరుపతమ్మ, మజ్జి సుశీల సభ్యులు లొంగిపోవడం జరుగుతుంది. వీరు మావోయిస్టులకి పోలీసుల యొక్క సమాచారం, బియ్యం, కూరగాయలు మరియు ఇతర వస్తువులు చేరవేయడం జరిగేది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఆర్పిఎఫ్ పిఎంజి పంచమీలాల్, ములుగు డిఎస్పి రవీందర్, వెంకటాపురం సిఐ కుమార్, పస్ర సీఐ రవీందర్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# తాసిల్దార్ కార్యాలయం తనకి చేసిన ఆర్డీవో...



నాగల్ గిద్ద మండలం ఏప్రిల్/11/ పల్లె వెలుగు నాగల్ గిద్ద తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో అశోక్ చక్రవర్తి... మండల కేంద్రమైన నాగల్ గిద్ద తాసిల్దార్ కార్యాలయాన్ని నారాయణఖేడ్ ఆర్డిఓ అశోక్ చక్రవర్తి తనకి చేశారు ఈ సందరరేగా కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు.. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పథ కాలైన ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ తో పాటు పారిశుధ్యం నర్సరీ. నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహించరాదన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బలరాం ఎంపీడీవో మహేశ్వర రావు ఇన్చార్జి తాసిల్దార్ శివక ృష? తదితరులు ఉన్నారు

# కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహనీయుల జయంతి నిర్వహణ.



కేసముద్రం, ఏప్రిల్ 11(పల్లె వెలుగు: కేసముద్రం మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.డి.రాజు అధ్యక్షతన శుక్రవారం సామాజిక సంఘ సంస్కర్త జ్యోతిరావ్ పూలే, ముందస్తుగా రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ డా.డి. రాజు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు సమాజంలో సమానత్వం కోసం పోరాడారు. వారి సంకల్పం, త్యాగాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. కళాశాల ప్రాంగణంలో మహానేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలో అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, సి హెచ్ మైసయ్య, గడిగెల రాజు, ఎం.డి.మున్ని, అలువాల యాదగిరి, ఉదుత రవి, సోమ ప్రవీణ్ పాల్గొని, మహానాయకుల జీవితాలపై ప్రసంగిస్తూ విద్యా హక్కు, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆచరణాత్మక అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com